ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 14-03-2026 పేజీలు : 16

# విద్యార్థుల అవస్థలపై కదిలిన అధికార యంత్రాంగం

## -"విజన్ ఆంధ్ర" ఎఫెక్ట్

### -హాస్టల్‌ను తనిఖీ చేసిన ఐటీడీఏ ఏపీవో

వాజేడు,మార్చి13(విజన్ ఆంధ్ర): విద్యార్థుల వసతులపై ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం.. అనే శీర్షికతో "విజన్ ఆంధ్ర" దినపత్రికలో శుక్రవారం వార్తను ప్రచురితం చేశారు. దీంతో ఈ వార్తకు స్పందించిన అధికార యంత్రాంగం విద్యార్థుల అవస్థలు తెలుసుకున్నారు. ఐటీడీఏ ఏటూరునాగారం ఏపీవో వసంతరావు టిజిటిడబ్ల్యూఆర్జెసి గర్ల్స్ హాస్టల్ వెంకటాపురం ఎట్ వాజేడు ను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్టేట్ మెంట్ తీసుకున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం ఆహారం అందజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు ఇచ్చిన స్టేట్ మెంట్ ను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు



# విజన్ ఆంధ్ర కథనానికి స్పందించిన

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

### ఈ ఆసుపత్రికి పేషెంట్లు రావద్దు

### జిల్లా డిఎంహెచ్వో రవికుమార్



కొల్లాపూర్ మార్చి 13 : (విజన్ ఆంధ్ర) : కొల్లాపూర్ సాయి కృప ఆసుపత్రిలో గత కొన్ని రోజుల క్రితం ఒక మైనర్ బాలికకు అబార్షన్ చేసిన ఆస్పత్రి యజమాని ఒక గైనకాలజిస్ట్ ను మరొక సిబ్బందిని కొల్లాపూర్ గౌరవనీయ స్థానం 14 రోజుల రిమాండ్ కు ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ గారి జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ లో ఒక మీటింగ్ ను నిర్వహించుకుని పోలీసు వాళ్ళు ఏదైతే కంప్లైంట్ ఇచ్చారో దాని ప్రకారం వైద్య ఆరోగ్య శాఖలో ఒక కమిటీని నియమించి కమిటీ తీర్మానం అనేది ఆసుపత్రినీ సీజ్ చేయమని ఇచ్చారు దానిలో భాగంగా లీగల్ మైనర్ బాలికకు అబార్షన్ చేశారు అని నిర్ధారణ కావడంతో హాస్పిటల్లో సీజ్ చేయడం జరిగిందని జిల్లా డీఎంహెచ్వో మీడియా ముందు తెలిపారు. అలాగే ఈ ఆసుపత్రికి పేషెంట్లు ఇవ్వరు రావద్దని ప్రజలను ఆయన కోరారు . మీతో ఏమన్నా హాస్పిటల్ కి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకి జిల్లా వైద్య అధికారి ఇచ్చిన వివరణ కొన్ని రోజుల కింద ఈ ఆస్పత్రిలో అబార్షన్ జరిగిందని వచ్చిన ఆరోపణలకు మాకు ఆ ఆరోజు అబార్షన్ జరిగినట్లు ఏమీ ఆధారాలు ఆస్పత్రిలో లభించలేదని కానీ మైనర్ బాలిక ఈ హాస్పిటల్లో తనకు అబార్షన్ జరిగిందని పోలీసులకు ఇచ్చిన కంప్లైంట్ మేరకు ఇంకా పోలీస్ వాళ్ళు నివేదిక ఎంక్వయిరీ ని బట్టి పరదారు గా మేము చర్యలు తీసుకుంటామని , ఇది సస్పెన్స్ లో ఉంది కాబట్టి నిందితులు రిమాండ్ అయినందుకు హాస్పిటల్ ను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా డిఎంహెచ్ఓ పత్రిక జర్నలిస్టులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొల్లాపూర్ ఎస్సై బండారి సురేష్ పోలీసులు ఉన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్

మల్వార్, మార్చి 13 విజన్ ఆంధ్ర: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని కొయ్యూర్, మల్లారం, తాడిచెర్ల గ్రామాల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి ప్రదాన సెంటర్లలో కరపత్రాలు అంటించి పంపిణీ చేశారు. స్మార్ట్‌ఫోన్‌ల వాడకం పెరిగిపోయిందని దీంతో సైబర్ నేరగాళ్లు తప్పుడు లింక్‌లు పంపి డబ్బులను మనకు తెలియకుండానే కాజేస్తున్నారని అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత చెడు అలవాట్లు, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్టు షాపులకు అండగా వైన్స్



- పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు
- నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు
- పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు
- మండలంలో గ్రామాల్లో ఎనీ టైం మద్యం
- తెల్లవారి నుంచి అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు
- రోడ్డు కి ఇరువైపులా బెల్ట్ షాప్‌లు
- ఎక్కడికక్కడ వెలిసిన బెల్ట్ షాపులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

అనంతగిరి, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల దందా జోరుగా పెరుగుతుంది. ఏ గ్రామంలో అయినా మెడికల్ షాప్ ఉంటుందో లేదో కానీ వీధికొక బెల్ట్ షాప్ మాత్రం ఉంటుందంటే ఎంత భారీ ఎత్తున మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో ఊహించవచ్చు. ఎలక్షన్ల సమయంలో బెల్ట్ షాపులపై నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారు.

3 పేజీలో...

# పట్టభద్రులు సమాజాభివృద్ధి,దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి

- గౌ.ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్
- ఘనంగా యోగి వేమన విశ్వవిద్యాలయం 11,12,13,14 వ
- స్నాతకోత్సవ వేడుకలు
- 176 మంది ప్రతిభా వంతులకు బంగారు పతకాలు
- 70 మంది పరిశోధక విద్యార్థులకు డాక్టరేట్లు ప్రదానం
- ఏరో స్పేస్ శాస్త్రవేత్త మరియు సలహాదారు డా.కోటా హరినారాయణ,
- సైంటిస్ట్ , లీడర్ డా. శేఖర్ సి.మండేలకు గౌరవ డాక్టరేట్ ల ప్రదానం
- పట్టాలందుకొనేందుకు తరలి వచ్చిన విద్యార్థులు

9 పేజీలో...

# కొలాంగూడ సాటిలైట్ సెంటర్ పాఠశాలలో

# 'వాటర్ బెల్' కార్యక్రమం



## - ఎస్ఆర్పీ ఈటా

గాదిగూడ, మార్చి13(విజన్ ఆంధ్ర):వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్ఆర్పీ ఈటా అన్నారు.శుక్రవారం గాదిగూడ మండలంలోని కొలాంగూడ సాటిలైట్ సెంటర్ పాఠశాలలో 'వాటర్ బెల్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు డీహైడ్రేషన్ (నీటి శాతం తగ్గడం) గురికాకుండా కనీసం మూడు సార్లు పాఠశాలల్లో ప్రతి రోజు ఉదయం 10,11,12 గంటలకు పిల్లలు మంచి నీరు తాగేందుకు వీలుగా ప్రత్యేకంగా 'వాటర్ బెల్' మోగించగానే విద్యార్థులందరూ ఉత్సాహంగా నీటిని తాగారు.ఈ అలవాటు విద్యార్థుల్లో క్రమశిక్షణను,ఆరోగ్య స్పృహను పెంపొందిస్తుందని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.ఎస్ఆర్పి ఈట ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల సమయాల్లో నిర్ణీత వ్యవధిలో బెల్ కొట్టినప్పుడు విద్యార్థులందరూ తప్పనిసరిగా నీరు తాగేలా చూడాలని ఉపాధ్యాయులను సూచించారు.చదువుతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలని అన్నారు.నీరు తాగడం వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీంజీ,మెస్రం గంగాధర్,శ్రీరామ్, బాబురావు,విద్యార్థులు, పాల్గొన్నారు

# శుభ్రత పరిశుభ్రత ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి

- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ.
- శుభ్రత పరిశుభ్రత పై గ్రామప్రజలకు అవగాహన.
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ



నందిగామ:మార్చి 13(విజన్ ఆంధ్ర న్యూస్) : గ్రామంలో పారిశుధ్యం,శుభ్రత పరిశుభ్రత మెరుగుపడలంటే ప్రతి ఇంటి నుంచి శుభ్రత పరిశుభ్రత మొదలవ్వాలని జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు. ప్రజల సేవే మెరుగుదల లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శుక్రవారం నందిగామ మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుభ్రత పరిశుభ్రత పై గ్రామప్రజలకు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి చెత్తను రోడ్లపై విచ్చలవిడిగా వేయకుండా,తడి మరియు పొడి చెత్తగా వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్లకు మాత్రమే అందజేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వార్డుల్లో మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి,యుద్ధ ప్రాతిపదికన డ్రైనేజీలను శుభ్రం చేయించారు.గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించి,ఫాగింగ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిగామ గ్రామాన్ని జిల్లాలోనే మేటి గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు.ఈ 99 రోజుల ప్రణాళిక విజయవంతం కావడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సార వెంకటేష్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి,వార్డుసభ్యులు అగ్గి ప్రసాద్ గౌడ్,శివగళ్ల ప్రవీణ్,బొమ్మగళ్ల నర్సింహ,టైలర్ కృష్ణ,కరోబర్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సుజాత,కమలమ్మ,ఆశ వర్కర్లు సుజాత,నవణిత,నిలమ్మ,శోభ, రేణుక,నాయకులు,కార్యకర్తలు దేవిడ్,అగ్గి కృష్ణ గౌడ్,నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు పాటించి దిగుబడి సాధించి..



సారంగాపూర్, మార్చి13( విజన్ ఆంధ్ర ) : మండలంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగులో తీసుకోవాల్సిన మెలుకువలు నీటిపారుదల మరియు ఎరువుల యాజమాన్యం పురుగులు తెగుళ్ళ నివారణ మరియు వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డా . విద్య మరియు డివిజనల్ ఉద్యాన అధికారి డా. మౌనిక ఉద్యాన విస్తీర్ణ అధికారి దేవన్న, సారంగాపూర్ గ్రామ సర్పంచ్ భూమన్న అడెల్లి సర్పంచ్ దండు. సాయన్న నాగపూర్ గ్రామ సర్పంచ్ కైలాస్ ఆయిల్ పామ్ ఏరియా మేనేజర్ ప్రణీత్, క్లస్టర్ ఆఫీసర్స్ కృష్ణ రెడ్డి, చిన్నయ్య మరియు ఆయిల్ ఫామ్ రైతులు పాల్గొన్నారు. అనంతరం క్షేత్ర సందర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నర్సరీ మొక్కల ఎంపిక నుండి గెలల కోత వరకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరిగింది.

# జేకే మల్టీకేర్ హాస్పిటల్‌లో ల్యాప్రోస్కోపిక్ సెంటర్ ప్రారంభం



హుజూర్ నగర్, మార్చి 14(విజన్ ఆంధ్ర): హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు అత్యాధునిక సాంకేతిక పద్ధతులతో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో స్థానిక జేకే మల్టీకేర్ హాస్పిటల్‌లో ల్యాప్రోస్కోపిక్ సెంటర్‌ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ఆధునిక వైద్య రంగంలో ల్యాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలకు ప్రాధాన్యత పెరుగుతోందని, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు. అనంతరం హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ కలాం మాట్లాడుతూ.. అత్యాధునిక పరికరాలతో గాల్ బ్లాడర్, అపెండిక్స్, హెర్నియా వంటి శస్త్రచికిత్సలను ల్యాప్రోస్కోపిక్ పద్ధతిలో సురక్షితంగా నిర్వహించవచ్చని తెలిపారు.

ల్యాప్రోస్కోపిక్ ప్రత్యేకతలు:

పెద్ద కోతలు అవసరం లేకుండా చిన్న రంధ్రాల ద్వారా కెమెరా సహాయంతో ఈ సర్జరీలు చేస్తారని, దీనివల్ల రక్తస్రావం తక్కువగా ఉంటుందని డాక్టర్ వివరించారు. రోగులు త్వరగా కోలుకోవడంతో పాటు నొప్పి కూడా తక్కువగా ఉండటం ఈ విధానం ప్రత్యేకత అని పేర్కొన్నారు.

పాల్గొన్న ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కౌన్సిలర్లు జక్కుల మల్లయ్య, కోడి జ్యోతి ఉపేందర్, నాయకులు జక్కుల నవీన్, ఖలీల్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. అలాగే హాస్పిటల్ ఇంచార్జ్ షేక్ లతీఫ్, లక్ష్మి నారాయణ, షేక్ సైదా, జేసీబీ షఫీ, ఎం.డి. లతీఫ్, లైటింగ్ జాని, చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు అండగా ఉంటాను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఉట్నూర్, మార్చి 13, (విజన్ ఆంధ్ర): ఉట్నూర్ మండలం నవోదయనగర్ కి చెందిన ఆత్రం గంగుబాయి బిడ్డకు జన్మనిచ్చి రక్తహీనతతో మృతి చెందింది. గత నాలుగు నెలల క్రితం ఆమె భర్త కూడా చనిపోవడంతో అనాథలైనా పిల్లలు, విరల్ జంగుబాయిలకు ఇద్దరు పిల్లలున్నారు, ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఈరోజు వారి ఇంటికి చేరుకొని చిన్న పిల్లలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు, ఎలాంటి అవసరం ఉన్న తెలియజేయాలని 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కుటుంబ సభ్యులు , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షలు: పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు వన్ టౌన్ సీఐ కె. శ్రీనివాసరావు

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 13 విజన్ ఆంధ్ర : పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పట్టణంలోని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పట్టణ పరిధిలోని మూడు పరీక్ష కేంద్రాల్లో మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల పరిసరాల్లో సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉంటుందని చెప్పారు. నిషేధాజ్ఞల ప్రకారం పరీక్ష కేంద్రాల వద్ద ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం నిషేధమని స్పష్టం చేశారు. అలాగే పరీక్ష కేంద్రాల నుంచి 500 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# గోదావరిఖనిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కౌన్సిలింగ్ తరగతులు ప్రారంభం..



గోదావరిఖని మార్చి–13(విజన్ ఆంధ్ర) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్టడీ సెంటర్--055 గోదావరిఖనిలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జై కిషన్ ఓజా, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ సెమిస్టర్, 4వ సెమిస్టర్ మరియు 6వ సెమిస్టర్ విద్యార్థులకు మార్చి 15, 2026 నుండి ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు. సంబంధిత విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం గోదావరిఖని స్టడీ సెంటర్--055 ను సంప్రదించవచ్చని తెలిపారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు ఎస్ ఆర్ ఎన్ కె లో చేరండి ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు డిగ్రీ 2026, 2027 ప్రవేశాల కోసం విస్తృతంగా ప్రచారం చేపట్టిన ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ బృందం........



బాన్సువాడ మార్చ్ 13 (విజన్ ఆంధ్ర). విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కొరకు బాన్సువాడ ఎస్ ఆర్ ఎన్ కె కళాశాలలో చేరండి అని శుక్రవారం పరీక్షా కేంద్రాల వద్ద వినూత్న ప్రచారం నిర్వహించిన ఉపాధ్యాయులు. బాన్సువాడ లోని ఎస్ ఆర్ ఎన్ కె ప్రభుత్వ డిగ్రీ ి పిజి కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందూర్ గంగాధర్ ఆదేశానుసారం అధ్యాపక బృందం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్ష కేంద్రాల వద్ద డిగ్రీ 2026-27 ప్రవేశాల గురించి ప్రచారాన్ని నిర్వహించారు. బాన్సువాడ కో ఎడ్యుకేషన్, ఉమెన్స్ జూనియర్ కాలేజ్, ఉర్దూ మీడియం, రేణుక ఒకేషనల్ కాలేజ్, పిట్లం, ఠాగూర్ జూనియర్ కాలేజ్, కోయగుట్ట రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మైనారిటీ జూనియర్ కాలేజ్ బాన్సువాడ, గాంధారి, పిట్లం, బిచ్కుంద, వర్ని, కోటగిరి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ ఆర్ ఎం కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరపత్రాల ను విద్యార్థుల కు అందజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకు లు కళాశాల లో గల ఎస్ ఈ టి, ఎన్ ఈ టి, ఎస్ ఎల్ ఈ టి, పీహెచ్డీ, అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక లాబరేటరీ వసతులు, అన్ని అంశాల కు సంబంధించిన లైబ్రరీ, ఆటస్థలం, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ లకు సంబంధించిన మూడు యూనిట్లు, వర్చువల్ క్లాస్ రూమ్, విశాలమైన సెమినార్ హాల్ తో పాటు కళాశాల లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం కలదని, ఎస్ టి, ఎస్ సి, బి సి విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉన్నదని, నాక్ నాక్ బి ం గుర్తింపు తో సహా స్వయం ప్రతిపత్తి హోదాను కలిగి గత విద్యా సంవత్సరం లో అత్యున్నత ఫలితాలను సాధించిన ఎస్ ఆర్ ఎన్ కె డిగ్రీ ి పీజీ కళాశాల లో చేరి మీ ఉజ్వల భవిష్యత్తు ను నిర్మించుకోవాలని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కు తెలియజేశారు. ఈ సందర్భం గా ప్రచారాన్ని నిర్వహించిన అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ .గంగాధర్ అభినందించారు.

# మున్సిపల్ కో-కన్వీనర్‌గా రావుల శేషగిరి నియామకం

కుత్బుల్లాపూర్, మార్చి 13 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరిని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కో-కన్వీనర్‌గా నియమించిన సందర్భంగా ఆయన పలువురు పార్టీ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి లను వారి నివాసాల్లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రావుల శేషగిరి తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు మున్సిపల్ రంగంలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్, యువ నాయకులు రావుల పృథ్వి, ఉమ్మడి గాజులరామారం డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్ నేత, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కండి శ్రీరాములు,



జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, 128 చింతల్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ సదానంద్, సుభాష్ నగర్ డివిజన్ నాయకులు యాదగిరి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు రావుల శేషగిరికి అభినందనలు తెలియజేసి, కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్

**ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో కుత్బుల్లాపూర్**

**- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**

**-నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**

**- ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం**



కుత్బుల్లాపూర్, మార్చి 13 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్‌లోని తన నివాస కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ను నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు వివిధ కార్యక్రమాలకు ఆహ్వానాలు అందజేయడంతో పాటు, స్థానిక సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను ఎమ్మెల్యేకు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ప్రజలు తనను కుటుంబ సభ్యుడిగా భావించి వరుసగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలిపించడం తమపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆశీర్వాదం, మద్దతుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్టు షాపులకు అండగా వైన్స్

ఇది అదునుగా భావించిన బెల్ట్ షాప్ నిర్వాహకులు ఇష్టానుసారుగా మద్యాన్ని అమ్ముతున్నారు. దీనికి తోడు వీరికి వైన్ షాప్ నిర్వాహకులు కూడా సపోర్ట్ చేయడం విడ్డూరం.

**- ప్రోత్సహిస్తున్న వైన్స్ నిర్వాహకులు**

అనంతగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ లైసెన్సు అధికారకంగా ఇచ్చిన ఉన్న వైన్ షాప్ ఉంది. దీని ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరఫరా చేయాలి. ఈ మేరకు వైన్స్ లకు వెళ్లలేని వారు రాత్రి వైన్ షాపులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు స్థానిక బెల్ట్ షాపుల్లోనే మద్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్స్ నిర్వాహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు మేము చూసుకుంటాం అని భరోసా ఇస్తున్నారనే చర్చలు వినిపిస్తున్నాయి. అందుకుగాను ఒక్కో బీరు సీసాపై పది రూపాయలు, మద్యం బాటిల్ పై పది నుంచి 30 వరకు వసూలు చేస్తున్నారని వినికిడి. బెల్ట్ షాపుల నిర్వాహకులు వినియోగదారుల నుంచి 30 నుండి 50 వరకు వసూలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయి. మద్యం మయంగా గ్రామాలు మారుతున్నాయి.

**ప్రత్యేక అమ్మకం విధానం**

బెల్ట్ షాపు అమ్మకాలకు వైన్స్ లో ప్రత్యేక అమ్మకం విధానాన్ని కూడా ప్రవేశపెట్టారని అర్థం చేసుకోవచ్చు. ఈ బెల్ట్ షాపుల నిర్వాహకులకు మద్యం అమ్మేందుకు వైన్స్‌లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, సాధారణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్ తో పాటు పక్కనే ప్రత్యేక షట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమితి స్థాయిలోనే మద్యం అమ్మాలి కానీ బెల్ట్ షాపు నిర్వాహకుల నుంచి అక్రమంగా వసూలు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్ లు మద్యం సీసాలు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. మండల వ్యాప్తంగా పెద్ద పెద్ద గ్రామాల్లో ఒక్కో గ్రామానికి 10 పైనే బెల్ట్ షాపులు ఉండగా చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలోనే వేల రూపాయల కాటన్ల మద్యం గ్రామాల్లో విక్రయాలు జరుగుతున్నాయి. బెల్ట్ షాపుల దందా మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్టుగా వైన్స్ నిర్వాహకులు కూడా సపోర్ట్ చేయడం చర్చనీయాంశం.

**- కిరాణా కొట్టే బెల్ట్ షాప్**

ప్రత్యేకంగా గ్రామాల్లో కిరాణా కొట్టులు నిత్యవసర సరుకులు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసుకుంటారు. వాటిని బెల్ట్ షాపులు గా మార్చి విక్రయాలు జరుపుతున్నారు. ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు ఉండేవి వాటిని కూడా భయం భయంగా నిర్వాహకులు నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపులు అంటే మద్యం దుకాణాలు లాగా కనిపించవు కిరాణా షాపులు మాదిరిగానే ఏర్పాటుచేసి మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఏ రాత్రి సమయంలో వెళ్లిన వినియోగదారులకు బెల్ట్ షాపులో మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆప్కారి శాఖ, పోలీస్ శాఖ తర్వాత కన్నెత్తి బెల్ట్ షాపులపై దృష్టి పెట్టకపోవడంతో ఇష్టానుసారంగా మద్యం విక్రయాలు గ్రామాల్లో జోరందుకున్నాయి.

**- అధికారులు చర్యలు తీసుకోవాలి**

గ్రామాల్లో మద్యం మత్తులో అర్ధరాత్రి వేళల్లో గొడవలు జరిగిన సందర్భాలు కూడా మండల వ్యాప్తంగా చాలా వరకు చూశాం. వైన్స్ రాత్రి 10 గంటలకు మూసి వేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు కూడా ఇబ్బందులు కలిగేలా మద్యం బాబులు వ్యవహరిస్తున్నారు. ఇటీవల మండల వ్యాప్తంగా జరిగిన పలు జాతర్ల కార్యక్రమాలలో మద్యం సేవించి గొడవలు జరిగిన సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. ఈ మేరకు స్థానికంగా ఉన్న కొందరు మద్యం షాపులపై చర్యలు తీసుకొని వాటిని నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనా మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా వైన్స్ నిర్వాహకుల అండదండలతో నడుపుతున్న బెల్ట్ షాపులు పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పరిమితికి మించి మద్యం అమ్మకూడదు అనే విధంగా వైన్స్ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేయాలని మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు కోరుతున్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

## పదో తరగతి విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుల గూడెం రాములు యాదవ్ శుభాకాంక్షలు



మర్పల్లి మార్చి 13 (విజన్ ఆంధ్ర) : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పదో తరగతి అనేది ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు తొలిమెట్టు లాంటిదని, ఇప్పటివరకు కష్టపడి చదివిన దానిని ఆత్మవిశ్వాసంతో పరీక్షల్లో ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఆరోగ్యపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, తల్లిదండ్రులు కూడా పిల్లల సామర్థ్యాలను గుర్తించి వారికి మానసిక ధైర్యాన్ని ఇవ్వాలి తప్ప, మార్కుల కోసం వారిపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావొద్దని ఆయన కోరారు. కష్టపడి చదివే ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గూడెం రాములు యాదవ్ ఈ సందర్భంగా ఆశీర్వదించారు.

# అంగన్వాడికి కుర్చీలు అందజేత

చిలిపిచేడ్ మార్చి 13 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో చిలిపిచేడ్ గ్రామానికి చెందిన కుమ్మరి సంగయ్య, గోపాల్ లు గ్రామంలో గల రెండు అంగన్వాడి సెంటర్లకు గాను 30 కుర్చీలు అందజేశారు. ఇటీవల కాలంలో వాళ్ల అమ్మ కీ శే కుమ్మరి చంద్రమ్మ మరణించినందున తన జ్ఞాపకార్థం కుర్చీలను బహుకరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ప్రశాంతి హెల్పర్లు శ్వేత స్వరూప వార్డు మెంబర్ న్యాత మొగులమ్మ చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి

బెల్లంపల్లి మార్చి 13 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్యంపై కొనసాగుతున్న ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ సల్ల కృష్ణవేణితో కలిసి 6వ వార్డులో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులోని డ్రైనేజీల శుభ్రత, చెత్త తొలగింపు పనులు, పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. పారిశుధ్య కార్మికులకు పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కాలనీల్లో ఎక్కడైనా చెత్త పేరుకుపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం కౌన్సిలర్ కృష్ణవేణి మాట్లాడుతూ , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ చెత్త బండిలోనే వేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉ



ండగలమని ఆమె పేర్కొన్నారు. స్వచ్ఛమైన బెల్లంపల్లి కోసం మున్సిపాలిటీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సంపత్ కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆర్పీ,వార్డ్ మహిళలు, బస్తీ వాసులు పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'స్వపరిపాలన దినోత్సవం'

## బాలల రాజ్యంలో పాలనా ముచ్చట్లు: నాగులపాటి అన్నారం పాఠశాలలో

పెన్ పహాడ్, మార్చి 13( విజన్ ఆంధ్ర) : చిట్టి చేతులు పాలనా పగ్గాలు పట్టాయి.. బుజ్జి పాదాలు అధికార పీఠాల వైపు అడుగులు వేశాయి. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల వేదికగా శుక్రవారం 'స్వపరిపాలన దినోత్సవం' అత్యంత ఉత్సాహంగా జరిగింది. విద్యార్థులే పాలకులుగా, అధికారులుగా మారి ఒక రోజంతా పాఠశాల పరిపాలనను నడిపించి అందరినీ అబ్బురపరిచారు.

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధుల పాత్రల్లో ఒదిగిపోయారు.

ముఖ్యమంత్రిగా మాతంగి వీనస, జిల్లా కలెక్టర్‌గా ఎన్. భరద్వాజ్ తమదైన శైలిలో బాధ్యతలు నిర్వహించగా, డీఈఓగా తేజ, మంత్రిగా ముఖేష్ విధులను చక్కబెట్టారు.

స్థానిక పాలనలో భాగంగా ఎమ్మెల్యేగా హారిణి, ఎమ్మార్వోగా తనుష్, ఎంఈఓగా మణిదీప్ తమ ప్రతిభను చాటారు.

ప్రజా ప్రతినిధులుగా ఏఎంపీసీ చైర్మన్‌గా ఎం. కీర్తన, సర్పంచిగా వర్షిత బాధ్యతలు చేపట్టి ప్రజా సమస్యలపై అవగాహన కల్పించారు.

కేవలం అధికారులే కాకుండా, విద్యా బోధనలోనూ విద్యార్థులు తమ సత్తా చాటారు. డి. యామిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించగా, ఉపాధ్యాయులుగా ఎండి. అసిద్, సాయిరాం, ఎన్. దీప్తి, ఎండి. అర్షావ్, గణేష్ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. వ్యాయామ ఉపాధ్యాయులుగా (పీఈటీ) యశ్వంత్, ఆనంద్, భవిష్య, కీర్తన, ఆసిక, కే. శివాని క్రమశిక్షణతో విధులను నిర్వహించి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా సక్రు నాయక్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, సమాజం మరియు ప్రభుత్వ వ్యవస్థల పట్ల వారికి ప్రాథమిక అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షం మరియు ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# అల్లకొండ చరిత్ర అంటే మహా ఇష్టం - అసిస్టెంట్ ఇంజనీర్ కిషన్

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) మార్చ్ 13:– దేశ స్వాతంత్ర్యనికి పూర్వము అల్ల కొండ చరిత్ర అంటే మహా ఇష్ట మని బాల్కొండ విద్యుత్ విభాగం అసిస్టెంట్ ఇంజనీర్ కిషన్ సీనియర్ జర్నలిస్ట్ పెంబర్తి నారాయణ శుక్రవారం రోజు అన్నారు.పూర్వం అల్లయ్య కొండయ్య పాలనలో ఖిల్లా, దుర్గాలు, కోటలు పర్యాటకులు చూడటా నికి చూడ ముచ్చటగా ఉన్నా యని ఆనాటి కట్టడాలు నేడు శిథిలమై పోతున్నా యని,మరి కొన్ని సంవత్సరాల్లో పూర్వ కట్టడాలు ఆనవాళ్లు లేకుండా పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేసారు." అల్లా కొండ ఊరు ఉద్భవం – ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " పుస్తకాన్ని పుస్తక రచయిత బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు ద్వారా పుస్తక పరిచయం కార్యక్రమంలో అల్లకొండ చరిత్రను కళ్లకు ఆగుపించే విదంగా పుస్తక రూపంలో తీసుక వచ్చిన పుస్తక రచయిత అల్ల కొండ క్షత్రియ బిడ్డ బి.అర్. నర్సింగ్ రావుని అభి నందిస్తూ అల్లకొండ చరిత్రను చదివి ఇంకో పదిమందికి చెపుతామని బాల్కొండలో ప్రతి ఇంట్లో ఈ పుస్తకం ఉండాలని బాల్కొండ ప్రజానీకానికి విజ్ఞప్తి చేసారు. శుక్రవారం రోజు జరిగిన పుస్తకం పరిచయ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పెంబర్తి



నారాయణ బాల్కొండ విద్యుత్ సిబ్బంది లైన్ మేన్స్ నరసయ్య, మల్లేష్,లక్ష్మమన్,నవీన్,సత్యం, సోమయ్య,రమేష్ తో పాటు వర్డ్ మెంబర్ తెడ్డు సందీప్ పాల్గొ న్నారు.

**ఖిల్లా కట్టడాలు అంతరించి పోవడానికి ప్రధాన కారణాలు నాలుగు**

అలాగే బాల్కొండ పురాతన ఖిల్లా కట్టడాలు అంత రించి పోవడానికి ప్రధాన కారణాలు నాలుగు అని పుస్తక రచయిత బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు వివరిస్తూ 1).బాల్కొండ లో పుట్టిన ప్రజలు అల్లకొండ ఖిల్లా చరిత్ర తెలుసుకోలేక పోవడం. 2).ప్రజల్లో ఐక్య మత్యం లేక పోవడం. 3).పూర్వ సాంకృతి సాశీప్రదా యాలు వది లేయడం 4).రాష్ట్ర పర్యాటక శాఖ మరియు కేంద్ర ప్రభుత్వాలు పురాతన కట్టడాల పున : నిర్మాణాలు చేయక పోవడ మేనని ఈ నాలుగు కార ణాల వల్లనే పూర్వ కట్టడాలు శితిలా వస్థలో ఉన్నా యని,నర్సింగ్ రావు ఆవేదన వ్యక్తం చేసారు.

**అల్ల కొండని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలి**

నిజామాబాదు జిల్లా పూర్వ అల్లకొండ,వల్లకొండ ఏ బాల్కొండ ఖిల్లాలో పురాతన కట్టడాలను పున: నిర్మాణం చేసి పర్యాటక కేంద్రాలుగా తీర్చి దిద్దాలని అల్లకొండ ఖిల్లా పరి రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు గొల్ల మల్లేష్ అన్నారు.అధ్యక్షులు బుసం సత్యనారా యణ మాట్లా డుతూ 1059 లో అల్లయ్య, కొండయ్య ద్వారా ఏర్పడ్డ "అల్లకొండ" వల్లకొండ నేటి బాల్కొండ ఖిల్లా ను మర మ్మత్తులు చేసి పర్యాటక కేంద్రాశీగా తీర్చి దిద్దటానికి కేంద్రం నిధులు మశీజూరి చేయించా లని,ఈ విషయంలో నిజామా బాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర వింద్ దృష్టికి మరియు భారత ప్రధానమంత్రి దృష్టికి తీసుక వెళ్లామని అవసరమైతే అందరం కలిసి ఢిల్లీ కి వెలదామని వారు బాల్కొండ సర్పంచ్ గాండ్ల రాజేష్ కు, గ్రామ వి. డి. సి పెద్దలకు విజ్ఞప్తి చేసారు.

# మంచిర్యాల జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ కొత్త కార్యవర్గం ఎన్నిక

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 13 విజన్ ఆంధ్ర : మంచిర్యాల జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ కొత్త కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. .సంఘ అభివృద్ధి, నెట్‌బాల్ క్రీడను ప్రోత్సహించడం, యువ క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడం లక్ష్యంగా ఈ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికలకు బి. వేణుగోపాల్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

నూతన కార్యవర్గం సభ్యులు

ప్రెసిడెంట్‌గా బి. కిరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా కమలరాజ్, జనరల్ సెక్రటరీగా యు. వెంకటేష్, ట్రెజరర్‌గా సందీప్ కుమార్, జాయింట్ సెక్రటరీగా డేనియల్ ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్స్‌గా ఎండీ అర్మన్, యు. అఖిల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో నెట్‌బాల్ క్రీడను మరింత అభివృద్ధి చేసి యువ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. నూతన కార్యవర్గానికి సీనియర్ క్రీడాకారుడు జె. ఆదిత్ కుమార్‌తో పాటు క్రీడాభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీరామనవమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో గోటి తలంబ్రాలు

బెల్లంపల్లి మార్చి 13 విజన్ ఆంధ్ర : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోటి తలంబ్రాల కార్యక్రమం బెల్లంపల్లి పట్టణంలోని 6వ వార్డులో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి వార్డ్ మహిళలతో కలిసి పాల్గొని గోటి తలంబ్రాలు తీశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సల్ల కృష్ణవేణి మాట్లాడుతూ శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రజల సహకారంతో 6వ వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మల్యాల మండలంలో శనివారం విద్యుత్ అంతరాయం

?మల్యాల, మార్చి 13 (విజన్ ఆంధ్ర): మల్యాల మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరియు రైతులకు శనివారం రోజున 33/11 కేవి మల్యాల మరియు తక్కలపల్లి సబ్‌స్టేషన్ నందు నెల వారి నిర్వహణ మరమ్మత్తులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరా మధ్యాహ్నం 03:30 గంటల నుండి సాయంత్రం 05:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును, దీని వలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి మల్యాల క్రాస్ రోడ్ గ్రామాలకు

తక్కలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో తక్కలపల్లి, మ్యాడం పల్లి మరియు మానాల గ్రామాల వినియోగదారులకు మరియు వ్యవసాయబావులకు విద్యుత్ అంతరాయం ఏర్పడును అని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) డి. దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

## మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి



ముధోల్: 13మార్చ్: విజన్ ఆంధ్ర : శనివారం నుండి జరిగే పదవ తరగతి పరీక్షలను సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో మొత్తం నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలంలోని కేంద్రంలో జెడ్పీ హెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 176 మంది విద్యార్థులు, రబీంద్ర ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 250 మంది విద్యార్థులు, ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలోని 171మంది విద్యార్థులు, మండలం లోని అష్ట జడ్పీహెచ్ఎస్ పరీక్ష కేంద్రంలో 126 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. పదవ తరగతి పరీక్షలు ఈనెల 14వ తేదీతో ప్రారంభమై ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించబడతాయని మండల విద్యాధికారి స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద చీఫ్ సూపరింటిండెంట్ లతోపాటు వైద్య సిబ్బంది, పటిష్టమైన పోలీసు భద్రత కల్పిస్తున్నట్లు వివరించారు.

# యుద్ధ ప్రాతిపదికన సింగూరు డ్యామ్ సేఫ్టీ పనులను పూర్తి చేయాలి

- హాజరు కానున్న 376 మంది విద్యార్థులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన విద్యాశాఖాధికారులు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్
- ఎండ వేడికి తగు ఏర్పాట్లు

నల్లబెల్లి,మార్చి13(విజన్ ఆంధ్ర) : మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు నేడు ప్రారంభమై వచ్చే నెల 13వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. పరీక్షల నిర్వహణకు సంబంధించి మండల విద్యాశాఖాధికారి అనురాధ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా నిర్వహణ కొరకు మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 136 మంది ,కారుణ్య జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 240 మంది పరీక్ష రాయనున్నట్లు స్పష్టం చేశారు.

-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలు నిఘా నీడలో



వనిచేయనున్నాయి. పరీక్షా సమయాల్లో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పరీక్ష రాసే విద్యార్థులకు,విధుల్లో ఉన్న అధికారులకు ఎవరైనా ఆటంకం కలిగించేలా చేస్తే ఉన్నతాదికారుల ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై గోవర్ధన్ హెచ్చరించారు.పరీక్షా సమయంలో కేంద్రాలకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని నిర్వాహకులకు సూచించినట్లు ఆయన తెలిపారు.

182 మంది విద్యార్థినిలు,194 మంది విద్యార్థులు మొత్తం 376 మంది పరీక్షకు హాజరు కానున్నారు.

విద్యార్థిని,విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు, భయాందోళనకు గురి కాకుండా స్వేచ్ఛగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలి.విద్యార్థులు ఆందోళన పడకుండా పరీక్షా కేంద్రానికి గంట ముందే చేరుకోవాలి.ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం.విపరీతంగా కొడుతున్న ఎండ వేడికి పరీక్షా కేంద్రాల్లో తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించాం.విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు అందుబాటులో వైద్య సేవలు ఏర్పాటు చేశాం.

# సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మిర్యాలగూడ, మార్చి 13 (విజన్ ఆంధ్ర) : నల్గొండ జిల్లా మిర్యాలగూడ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు వివిధ వేషధారణలో చక్కగా రాణించారు. ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, కలెక్టర్ గా, జిల్లా విద్యాశాఖ అధికారిగా, ఎంఈఓ తో పాటు ఉపాధ్యాయులుగా చిన్నారులు చక్కగా తమ పాత్రలను పోషించి కోలాహలంగా సెల్ఫ్ డే ను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నూరి రవికుమార్ మాట్లాడుతూ విలువలతో కూడిన నైతిక విద్య వికాస అభివృద్ధి కోసం శ్రీ సరస్వతి విద్యా నిలయాలు పనిచేస్తున్నాయన్నారు. విద్యతోపాటుగా సమాజ పోషణ, కుటుంబాలతో సంబంధాలు, మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా విద్యా వికాసానికి తమ పాఠశాల పునాది వేస్తుందన్నారు. ఆంగ్ల భాష నైపుణ్య వికాసం కోసం ప్రత్యేక శిక్షణను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం వివిధ వేషధారణలో అలరించిన చిన్నారులకు బహుమతులను



అందించారు. ముఖ్యమంత్రిగా తల్లం అకుల్, విద్యాశాఖ మంత్రిగా రిషిక, కలెక్టర్ గా తల్లం మహదేవ్, డీఈఓ గా శివమాన్ సింగ్, ఎంఈఓ గా హాసినిలు చక్కగా రాణించాలన్నారు. కార్యక్రమంలో మాతాజీలు నాగమణి, స్వాతి, మానస, శ్రావణి, జయ, నాగలక్ష్మి, సత్యవతి, పార్వతి, పాఠశాల కార్యాలయ ప్రముఖ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ డివిజన్ లో పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

## హుస్నాబాద్ కోహెడ అక్కన్నపేట మండల విద్యాధికారులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 13 : తెలంగాణలో శనివారం నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని హుస్నాబాద్ అక్కన్నపేట కోహెడ మండలాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డివిజన్ లోని మండల విద్యాధికారులు బండారి మనిలా,పద్మయ్య, గుగులోతు రంగా నాయక్ లు తెలిపారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ మండల విద్యాధికారి బండారి మనీలా మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణంలో జెడ్పి బాలుర పాఠశాల 220మంది విద్యార్థులు, జడ్పీ బాలికల పాఠశాలలో 201మంది విద్యార్థులు మోడల్ స్కూల్ లో 240 మంది విద్యార్థులు జిల్లలగడ్డ గ్రామం టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్ పాఠశాలలో 228 మంది విద్యార్థులు మొత్తం హుస్నాబాద్ మండలంలో బాలురు 430 బాలికలు 459 మొత్తం 889 విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాస్తున్నట్లు తెలిపారు. కోహెడ మండల విద్యాధికారి పద్మయ్య మాట్లాడుతూ జెడ్పి పాఠశాల కోహెడలో 177 మంది విద్యార్థులు,కోహెడ తెలంగాణ స్టేట్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో 200 మంది విద్యార్థులు, శనిగరం జిల్లా పరిషత్ పాఠశాలలో 146 మంది విద్యార్థులు మొత్తం కోహెడ మండలంలో 523 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్ష రాస్తున్నట్లు



తెలిపారు. అక్కన్నపేట మండల విద్యాధికారి గుగులోతు రంగా మాట్లాడుతూ అంతకపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 125 మంది విద్యార్థులు, గౌరవెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 85 మంది విద్యార్థులు మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీటి వసతి, శానిటేషన్, వైద్య సిబ్బందిని ఆశావర్కర్లను,ఇన్విజిలేటర్లను,విద్యుత్ సౌకర్యం,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు దుకాణాలు తెరువద్దని కోరారు.అన్ని విభాగాల అధికారుల సహకారంతో 10వ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారులు తెలిపారు.

# తెలుగు సాహితీ ఆణిముత్యం మొల్లమాంబ: నీలకంఠం జయరామకృష్ణ

**-- పెన్‌పహాడ్‌లో ఘనంగా ఆది కవయిత్రి జయంతి వేడుకలు**

**-- కుమ్మరి మహిళలకు ఘన సన్మానం**



పెన్‌పహాడ్, మార్చి 13 (విజన్ ఆంధ్ర ): తెలుగు సాహిత్యంలో ఆది కవయిత్రిగా గుర్తింపు పొందిన ఆతుకూరి మొల్లమాంబ సేవలు చిరస్మరణీయమని కుమ్మరి సంఘం నాయకులు నీలకంఠం జయరామకృష్ణ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలో జయరామకృష్ణ ధరణి ఆధ్వర్యంలో మొల్లమాంబ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం జయరామకృష్ణ మాట్లాడుతూ, 16వ శతాబ్దానికి చెందిన మొల్లమ్మ కుమ్మరి కుటుంబంలో జన్మించి, తన అసాధారణ ప్రతిభతో తెలుగులో రామాయణాన్ని రచించిన తొలి మహిళగా చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. గ్రాంథిక భాషా ప్రాబల్యం ఉన్న కాలంలోనే సామాన్యులకు సైతం అర్థమయ్యేలా అత్యంత సరళమైన, రమణీయమైన శైలిలో 'మొల్ల రామాయణం' రచించారని కొనియాడారు. కేవలం ఐదు రోజుల్లోనే 871 పద్యాలతో కూడిన ఆరు కాండాల రామాయణాన్ని పూర్తి చేయడం ఆమె అపార పాండిత్యానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కుమ్మరి మహిళలను శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దండ సునంద వెంకట్ రెడ్డితో పాటు నీలకంఠం వెంకటేశ్వర్లు, వసంత, నీలకంఠం సత్యం చలిగంటి పుల్లారావు, మహేష్, శోభ, మంగమ్మ, సైదులు, మధు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలంలో మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ప్రముఖ తెలుగు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ విజయ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని సరళమైన తెలుగు భాషలో ప్రజలకు అర్థమయ్యే విధంగా అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని తెలిపారు. తెలుగు సాహిత్యానికి ఆమె చేసిన సేవలు ఎంతో గొప్పవని కొనియాడారు. తెలుగు కవితా రంగంలో మొల్లమాంబకు ప్రత్యేక స్థానం ఉందని, ఆమె రచనలు సమాజానికి



మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న లింగ, కుల వివక్షలను ఎదుర్కొంటూ తన రచనల ద్వారా ప్రజలకు మంచి సందేశాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన యువజన సంఘ సభ్యులు, గ్రామ ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో కవయిత్రి మొల్లమాంబ 586వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శాలివాహన సంఘం అధ్యక్షులు అవునూరి ఎల్లం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, మాజీ సెస్ డైరెక్టర్ విజయ రామారావు పాల్గొన్నారు. అలాగే మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు సిలివేరి స్వామి, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు మరియు గ్రామ ప్రజలు, కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరై మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మొల్లమాంబ తెలుగు సాహిత్యంలో చేసిన సేవలను వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న



వారందరూ ఆమె ఆలోచనలు మరియు సాహిత్య వారసత్వాన్ని తరతరాలకు చేరవేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు కలిసి విజయవంతం చేశారు.

# పదవ తరగతి పరీక్షకు సర్వం సిద్ధం

**పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించిన మండల విద్యాధికారి విఠల్**

చిలిపిచేడ్ మార్చి 13 విజన్ ఆంధ్ర మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో మార్చి 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ విఠల్ అన్నారు. శుక్రవారం నాడు పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు మండలంలోని ఐదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 134 విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. మండల విద్యాధికారి విఠల్ మాట్లాడుతూ విద్యార్థులు మొదటి రోజు పరీక్షకు ఒక గంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ప్రశాంతంగా ఎలాంటి ఆందోళన చెందకుండా పరీక్షలు రాయాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ గాని స్మార్ట్ వాచ్ లు గాని తీసుకొని పరీక్ష కేంద్రానికి రావద్దు అని తెలియజేసారు. విద్యార్థులు కచ్చితంగా పరీక్ష కేంద్రానికి వచ్చే ముందు హాల్ టికెట్స్ తీసుకొని రావాలని హాల్ టికెట్స్ లేనిచో పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని చెప్పడం జరిగింది. ఈసారి ప్రభుత్వం పరీక్షలలో



మార్పులు తీసుకురావడం జరిగిందని విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్, ప్రశ్నాపత్రంలో ప్రతి పేజీకి క్యూఆర్ కోడ్ కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పరీక్ష రాసే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విట్టల్, చీఫ్ సూపరిడెంట్ దస్సింగ్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రమేష్ , కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ ,ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# అక్షరాల సాక్షిగా.. అన్యాయం! ఒక్క గదిలోనే ఐదు తరగతులు!

## దోసపహాడ్ 'జంగంపడిగ' కాలనీ పాఠశాల దుస్థితి.. చెట్ల కిందనే 62 మంది విద్యార్థుల చదువులు

పెన్ పహాడ్, మార్చి 13(విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని పాలకులు చెబుతున్న మాటలు క్షేత్రస్థాయిలో నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామం, జంగంపడిగ కాలనీలోని ప్రాథమిక పాఠశాల నేడు పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. 62 మంది చిన్నారుల భవిష్యత్తు ఒక్క గదిలో బందీ అయిపోయింది.

ఒక్క గది.. 62 మంది విద్యార్థులు!

ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుండి ఐదో తరగతి వరకు విద్యార్థులు ఉన్నారు. మొత్తం 62 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, వారికి అందుబాటులో ఉన్నది కేవలం ఒక్కటంటే ఒక్కటే తరగతి గది. ఆ



ఒక్క గదిలోనే ఐదు తరగతుల పిల్లలను కూర్చోబెట్టి పాఠాలు చెప్పడం ఉపాధ్యాయులకు అసాధ్యంగా మారింది. తరగతుల మధ్య సమన్వయం లేక, అందరూ ఒకే చోట ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ..

గది సరిపోకపోవడంతో మిగిలిన తరగతులను చెట్ల కిందనే నిర్వహిస్తున్నారు. ఎండ తీవ్రత పెరిగినా, ఆకస్మికంగా వర్షం కురిసినా చిన్నారుల పరిస్థితి వర్ణనాతీతం. ఆరుబయట చదువుకుంటున్న సమయంలో పాములు, తేళ్ల వంటి భయం పొంచి ఉండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

అధికారులు నిద్ర వీడాలి.. అదనపు గదులు నిర్మించాలి!

"మా పిల్లల చదువులు చెట్ల కింద సాగాలా?" అని జంగంపడిగ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేదని వారు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు (డిఈఓ) మరియు మండల అధికారులు తక్షణమే స్పందించి, అదనపు తరగతి గదులను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 62 మంది చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తెలిపారు.

## జేబీఆర్ కళాశాలల్లో మహిళల భద్రతపై అవగాహన



చేవెళ్ల,మార్చి 13 (విజన్ ఆంధ్ర): మహిళలపై వేధింపులు ఎదురైనప్పుడు వెంటనే ఫిర్యాదు చేయాలని తమ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ బి. శ్యామ్ సుందర్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లోని జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గాయత్రి దూరదృష్టి నాయకత్వంలో చేవెళ్ల డివిజన్ షీ టీమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల, జేబీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, జేబీఆర్ ఫార్మసీ కళాశాలల్లో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి. శ్యామ్ సుందర్ విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, వేధింపుల నివారణ, మహిళల రక్షణలో చట్ట అమలు సంస్థల పాత్రపై వివరించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎంఈఓ



...ండలంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలను శుక్రవారం ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేశారు ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి తెలకపల్లి,గౌరెడ్డిపల్లి,పరీక్ష కేంద్రాలను పరిశీలించారు పరీక్ష రాయబోయే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యత: చైర్‌పర్సన్ దేవర సమతావెంకటరెడ్డి

చేవెళ్ల,మార్చి 13 (విజన్ ఆంధ్ర): పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశంతో కలిసి పర్యటించిన ఆమె, కౌన్సిలర్ అతెల్లి మనీషాఅనంతరెడ్డి సమక్షంలో కాలనీ పరిసరాలను పరిశీలించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీధులు, డ్రైనేజీల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పట్టణ అభివృద్ధికి పరిశుభ్రత ఎంతో అవసరమని తెలిపారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దిష్ట ప్రదేశాల్లో వేయాలని ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే కాలనీలు స్వచ్ఛంగా, ఆరోగ్యకరంగా మారుతాయని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణం అందంగా ఉండేలా మున్సిపాలిటీ చర్యలు కొనసాగుతాయని చెప్పారు. అలాగే వార్డులో పారిశుద్ధ్య సిబ్బంది పనితీరును సమీక్షిస్తూ మురుగు నీరు నిల్వ ఉ



ండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు బండారు శైలజఆగిరెడ్డి, ముడవత్ కృష్ణ నాయక్, మద్దెల శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ చంద్రకాంత్, బీజేపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వడ్డే గణేష్, పురుషోత్తం రెడ్డి, అశోక్, ప్రశాంత్ రెడ్డి, కాలనీ వాసులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సాయి కిరణ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో డిప్యూటీ కమిషనర్ విద్యాలత ఆకస్మిక పర్యటన

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 13 బి టేకులపల్లి మండలం డిప్యూటీ కమిషనర్, పి ఆర్ డ ఆర్ఇ, హైదరాబాద్ విద్యాలత మేడం శుక్రవారం రోజు టేకులపల్లి మండలాన్ని ఆకస్మికంగా సందర్శించారు. మండలంలో అమలు జరుగుతున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లచ్చగూడెం గ్రామంలోని గడ్డి చెరువు కట్టపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు వద్ద గ్రామ సర్పంచ్‌తో కలిసి డ్రైన్ ఎండ్ సోక్ నిర్మాణ పనులను ప్రారంభించారు. తరువాత రైతు వేదికలో జరుగుతున్న వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారికి పలు సూచనలు చేసి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అజోల్లా పిట్ మరియు నర్సరీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి విద్యా చందన మేడం, సీఈఓ బి. నాగలక్ష్మి, డివై సీఈవో చంద్రశేఖర్, డి ఎల్ పి ఓ ప్రభాకర్,




ఎంపీడీవో బి. మల్లేశ్వరి, ఎంపీ ఓ గాంధీ, ఎస్ పి ఎం. కన్సల్టెంట్ రేవతి, ఏ ఈ పి ఆర్ నవీన్, ఏపీవో శ్రీనివాస్, సి ఈ తిరుపతయ్య, సర్పంచులు యాదళ్లపల్లి వెంకటేశ్వర్లు, పుల్ బంతి, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండా శ్రీ కోదండరామ స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

అనంతగిరి, మార్చి 13 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామ శ్రీ కోదండరామ స్వామి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా ధారావత్ రమేష్,వైస్ చైర్మన్ గా ధారావత్ లచ్చిరాం,ట్రెజరీగా గుగులోతు రవి,కార్యదర్శిగా ధారావత్ ఠాగుర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ సభ్యులుగా ధారావత్ శంకర్ (మేస్త్రి),భూక్యా మత్రు,ధారావత్ సుక్యా,ధారావత్ సైదులు,మండాన్ బాబు,మండాన్ బాలాజీ,భానోత్ రాజేష్,ధరావత్ సైదులు,భానోత్ సైధా,ధారావత్ బాలాజీ,ధారావత్ నూక్యా,గుగులోతు వస్రాం,ధారావత్ వెంకట్రాం,గుగులోతు హరియా,ధారావత్ వీరన్న,ధారావత్



రాజీవ్,ధారావత్ రామ,భానోత్ కీసు,ధారావత్ కృష్ణా,ధారావత్ వినోద్,భానోత్ రెడ్యా,ధారావత్ నాగేంద్ర,ధారావత్ రాంకోటి,వాంకడోతు గొబ్రీ,ధారావత్ శేఖర్,ధారావత్ రాంప్రసాద్,ధారావత్ రాము,మాళి తులసిరాం,ధారావత్ రామోజీ,భానోత్ హరియ లను ఎన్నుకున్నారు. ఈ చైర్మన్ ధారావత్ రమేష్ మాట్లాడుతూ కోదండరామస్వామి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న సీతారామచంద్రస్వామి కల్యాణం కమిటీ సభ్యుల సహకారంతో అంగరంగవైభవంగా నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా సుమారు70 లక్షల విలువ చేసే 12 కుంటల స్థలాన్ని ఆలయం కోసం దానం చేసిన ఆలయ స్థల దాత మాజీ సర్పంచ్ భానోత్ వెంకటేశ్వర్లు లక్ష్మిభాయి దంపతులు,వారి కుటుంబ సభ్యులకు ఆయన కమిటీ తపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత:: ఎస్సై నవీన్

అనంతగిరి, మార్చి 11 (విజన్ ఆంధ్ర): పోలీసు శాఖ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వశీ అతి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ ప్రజా భరోసా ఆధ్వర్యంలో బుధవారం అనంతగిరి మహిళా సమాభవన సంఘం కార్యాలయం నందు మహిళా భద్రత రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ మహిళలు బాలల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయని ఎవరైనా వేదింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పోలీస్ శాఖ మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని డయల్ 100



కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే పోలీసు వారు బాధితుల ఇంటి వద్దకు వచ్చి ఫిర్యాదులు స్వీకరించి ఇంటి వద్ద నుండి కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలపై పరిమితికి మించి ఎక్కకూడదు అని డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణించకూడదు అని మహిళలకు వివరించారు. ఇల్లు చక్కదిద్దినట్లుగానే సమాజాన్ని చక్కదిద్దే బాధ్యత మహిళలపై ఉన్నదని పిల్లలు చెడు దారిన వెళ్లకుండా వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళలు ఇంటి వద్ద నుండి డబ్బు సంపాదించవచ్చని సువర్ణ అవకాశం ఉందని సామాజిక మాధ్యమాల ద్వారా అపరిచితులు ఎవరైనా వ్యక్తిగత సమాచారం అడిగితే సమాచారాన్ని ఇవ్వకూడదు అని కోరారు. అప.రిచితులకు మన గుర్తింపు వివరాలు బ్యాంకు వివరాలు ఇచ్చినట్లయితే సైబర్ మోసాలు చేస్తారని ఆర్థిక నష్టం కలిగిస్తారని సూచించారు. కావున మహిళలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## రైతు భరోసా రెండో విడత నిధులు తక్షణమే విడుదల చేయాలి: అల్లి దేవేందర్

చేవెళ్ల,మార్చి 13 (విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో రైతు భరోసా రెండో విడత నిధులను ఆలస్యం చేయడం సమంజసం కాదని, ప్రభుత్వం వెంటనే డబ్బులు విడుదల చేసి రైతులకు ఊరట కల్పించాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శుక్రవారం ఆయన చేవెళ్లలో 'విజన్ ఆంధ్ర'తో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం రైతులకు రావాల్సిన రైతు భరోసా సాయం ఆలస్యమవు తుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆందోళన నెలకొంటోందని తెలిపారు. సాగు పనులకు అవసరమైన ఖర్చులు పెరుగుతున్న వేళ ఈ నిధులు రైతులకు కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే రెండో విడత మొత్తాన్ని విడుదల చేసి రైతుల ఆర్థిక భారాన్ని తగ్గించాలని కోరారు. ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇతర హామీల అమలులో స్పష్టత కనిపించడం లేదని విమర్శించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమ మార్గాన్ని ఎంచుకునే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యం

### - వార్డు సభ్యులకు ఎంపీఓ శ్రీనివాస్ సూచనలు



కొత్తగూడెం రిపోర్టర్ మార్చి 14(విజన్ ఆంధ్ర) లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని లోతువాగు గ్రామ పంచాయితీ రైతు వేదికలో గత ఐదు రోజులుగా నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

శుక్రవారం జరిగిన చివరి రోజు కార్యక్రమానికి ఎంపీఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వార్డులలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీధి దీపాల ఏర్పాటు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీలకు బకాయి ఉన్న ఇంటి పన్నులను వసూలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి తమ తమ పంచాయతీలను ఆదర్శ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని వార్డు సభ్యులకు సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, వంశీ, వెంకట్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన చేవెళ్ల ప్రజాప్రతినిధులు

చేవెళ్ల,ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ డీఎం సువర్ణచందు శుక్రవారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ లేకుండా ముందుకు సాగాలని హరీశ్‌రావు సూచించినట్లు తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పేర్కొన్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శెట్టి రమేష్, ఊరడి నర్సిములు, విట్టలయ్య, బేగరి యాదయ్య, గుడెపు ప్రవీణ్ కుమార్, రాజు, రాము, శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా పాలన ప్రగతిప్రాణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పేరు నందు మెడికల్ క్యాంపు

గద్వాల మార్చి 13 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం ఉప్పేరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతిప్రాణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జి రాజు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి స్థానిక సర్పంచ్ మహేశ్వరమ్మ హాజరై ప్రారంభించారు.

ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఆసుపత్రి స్పెషలిస్టులు డాక్టర్ అభిగ్నేష్ జనరల్ మెడిసిన్, ప్రియదర్శిని ఆప్తమాలజిస్ట్, మహతాబ్ జబీన్ గైనకాలజిస్ట్,హైమావతి ఆర్థోపెడిక్, ప్రదీప్ పీడియాట్రిషన్, డాక్టర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి గ్రామంలో ఉన్న వారందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మొత్తం ఓపి 152 మంది రాగా గర్భవతులు 59 మంది, ఎల్డర్లి కేర్ వారు 30 మంది, చిన్నపిల్లలు 23, టీ హబ్ షాంపుల్స్ 16 మందికి మరికొందరిని జిల్లా ఆస్పత్రికి రిఫరల్ చేసినట్టు డాక్టర్లు తెలిపారు. అనంతరం డాక్టర్లను షాలువల తో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు డాక్టర్ ఏంజెల్, డాక్టర్ భరత్, డాక్టర్ జ్ఞాని, రవీందర్ ఎం పి హెచ్ ఈ ఓ, పి హెచ్



ఎన్ నరసమ్మ, హెల్త్ సూపర్వైజర్ లక్ష్మి,ఎంఎల్ఎచ్పి స్టాఫ్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# హిందూ స్మశానం ను సందర్శించిన బిజెపి కౌన్సిలర్లు

కామారెడ్డి బ్యూరో మార్చ్ 13 (విజన్ ఆంధ్ర) కామారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువు వద్ద ఉన్న హిందూ స్మశానం లో సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ల స్మశానం సందర్శన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని పెద్ద చెరువు వద్ద ఉన్న స్మశాన వాటికను బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ల బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి, 39 వ వార్డు కౌన్సిలర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణంలో అంతటా ఉన్నట్టుగానే స్మశానం కూడా సమస్యల వలయంలో కూరుకు పోయిందని అన్నారు. చీకటి పడితే కరెంటు కనెక్షన్ లేదు అని, అంత్యక్రియల సమయంలో ఉండాల్సిన కనీస వసతులు లేవని, గత పాలక వర్గం కోట్లకు కోట్లు స్మశానానికి నిధులు కేటాయించారు కానీ వసతులు ఎందుకు ఏర్పాటు చేయలేదని అన్నారు. కాంట్రాక్టు చేసిన వారి తప్పిదమా, లేక బిల్లు రికార్డు చేసిన అధికారుల తప్పిదమా అర్థం కావడం లేదని అన్నారు. వర్షాలకి



కొట్టుకుపోయిన రోడ్లు , విద్యుత్ స్తంభాలు ఇంకా మరమ్మత్తులు చేయలేదని స్మశాన వాటిక వద్దకు వాహనం పోవడానికి రోడ్డు సౌకర్యం కూడా లేని దుస్థితికి స్మశానం ఉందని ఇప్పటికి అయినా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గంభీరావుపేట మార్చి 13 (విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శు క్రవారం రోజున డ్రై డే ఫ్రై డే కార్యక్రమం బరిగేల గూడెం లో సర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటి ఇట్టా తిరుగుతూ ఇంటి పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు వారానికి ఒక్కసారైనా ఇంటి పరిసరాల తోపాటు నీటి తొట్టిలు శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ వీర బధ్రయ్య, ఎంపీ ఓ సుధాకర్ , ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఏగదండి అర్జున్, ఈవో వినీల్ రెడ్డి , వైద్య సిబ్బంది ఏఎన్ఎంప్రమీల,ఆశా కార్యకర్త లత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్ రెడ్డి...

ఆర్మూర్ పట్టణంలోని విశ్రాంత సంఘ భవనంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఇటీవల నిర్వహించిన ఎన్నికలలో మన ఆర్మూర్ కు చెందిన సీనియర్ విశ్రాంతి ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంలో ఆర్మూర్ విశ్రాంత సంఘ భవనంలో అర్మూర్ డివిజన్ యూనిట్ కార్యవర్గ సభ్యులు శాలువాలు పూలమాలలతో ప్రత్యేక బహుమతితో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెన్షనర్స్ అందరూ ఐకమత్యంతో ఉ ండి,సమస్యల సాధనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్,కోశాధికారి నవజీవన్, గౌరవ అధ్యక్షులు రామ్ రెడ్డి, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి కరుణాసాగర్ రెడ్డి,సీనియర్ పెన్షనర్ రిటైర్డ్ ఎంఈవో మోహన్ రావు,ఆర్మూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యవర్గ సభ్యులు,పెన్షనర్స్ తదితరులు పాల్గొన్నారు.ఓ



అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మఠం పీఠాధిపతికి

# ఘన సన్మానం



మఠం, మార్చి 13 అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన మఠాధిపతి గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీ శ్రీ వెంకటాద్రి స్వామి వారిని శుక్రవారం సాయంత్రం తన నివాస గృహంలో అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ల వెంకటసుబ్బారెడ్డి, బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు నరసింహారెడ్డి, బద్వేలు మున్సిపల్ అధ్యక్షులు పెంచల్ రెడ్డి,బి. మఠం మండల అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డిలు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వెంకటాద్రి స్వామీ అఖిల భారత రెడ్డి సంఘం వారిని తన నివాస గృహంలోకి ఆహ్వానించి అందరిని ఆప్యాయంగా పలకరించడం జరిగింది ఈ సందర్భంగా స్వామివారు బ్రహ్మంగారి మఠం యొక్క విశిష్టత గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల రైతు విభాగం అధ్యక్షులు అబ్బిరెడ్డి, కల్లూరి వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు మేడమ్ రెడ్డి శివ భరత్ రెడ్డి, ఎత్తపు గురివిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సానం కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గోడి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి దృష్టికి తాడిచెర్ల సమస్యలు

**సర్పంచ్ బండి స్వామి**

మల్హర్, మార్చి 13 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామ పంచాయతీ సమస్యలను శుక్రవారం ఐటి పరిశ్రమల శాఖమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. గ్రామంలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ, వాటర్ సమస్యల గురించి అలాగే తాడిచెర్ల వ్యవసాయ రైతాంగం పంటపొలాలకు వెళ్లేందుకు సరైన రహదారులు లెక పడుతున్న ఇబ్బందుల గురించి విన్నవించారు. సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొల్లమాంబ గారి సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధికి , సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడింది

**జిల్లా రెవెన్యూ అధికారి**

కడప,మార్చి 13: (విజన్ ఆంధ్ర) మొల్లమాంబ గారి సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధి కి మరియు సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడిందని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కడప కలెక్టర్ కార్యాలయం లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు హాల్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ కడప జిల్లా గోపవరం గ్రామంలో కుమ్మరి కుటుంబంలో జన్మించిన ఆతుకూరి మొల్ల 16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవయిత్రి అని తెలిపారు.ఆమె రచనా శైలి సరళమైనది,రమణీయమైనది గా ఉండటంతో ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఉండదన్నారు.ఎందరో కవులు శ్రీరాముని చరిత్రను వివిధ విధాలుగా రచించినప్పటికీ,సామాన్య ప్రజలకు అర్థమయ్యే సరళమైన తెలుగు వాడుక భాషలో "మొల్ల రామాయణం"ను రచించడం ఆమె ప్రత్యేకత అని తెలిపారు.మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానం సంపాదించిందన్నారు.

కవయిత్రి మొల్ల తెలుగు సాహిత్యానికి చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా ఆమె జీవిత విశేషాలు మరియు సాహిత్య కృషి గురించి సంక్షిప్తంగా వివరించడంతో పాటు, సమాజానికి ఆమె అందించిన ప్రేరణాత్మక సందేశాలను ప్రస్తావించారు. మొల్లమాంబ గారి సాహిత్యం తెలుగు భాషా అభివృద్ధికి మరియు సామాజిక చైతన్యానికి ఎంతో తోడ్పడిందని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది,కుల సంఘాల నాయకులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలి

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 13 : తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిండం జరిగిందని పురపాలక సంఘ కమిషనర్ టీ.మల్లికార్జున్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో స్ప్రే, ఆయిల్ బాల్స్ వేయడం, బ్లీచింగ్ చల్లడం,చెత్త విభజనపై అవగాహన,డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు అధికమై ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది కావున నీటి నిలువ లేకుండా చూసుకోవాలని,చెత్తను బయట పడవేయకుండా మున్సిపల్ వాహనానికి చెత్తను వేరు చేసి అందించాలని ప్రజలను కోరారు.4 వ,10 వార్డులలో మినీ వాటర్ ట్యాంకులను శుభ్రం చేయడం జరిగిందని,పట్టణ ప్రజలందరూ స్వచ్ఛతలో భాగస్వామ్యమై హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ



హుస్నాబాద్ పట్టణంగా తయారు చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగు లత,పిల్లి తిరుపతి , బోలిశెట్టి రాజు, భూక్య సంపత్, సావుల మంజుల,పూదరి వరప్రసాద్,కేశవేణి రమేష్, బొల్లి శ్రీనివాస్,గాదెపాక రవీందర్, వాలా సుప్రజ, బత్తుల స్వరూప, మున్సిపల్ అధికారులు, బేసిల్ ఫౌండేషన్ సభ్యులు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు సమాజాభివృద్ధి,దేశ నిర్మాణం లో కీలక పాత్ర పోషించాలి

కడప,మార్చి 13 : (విజన్ ఆంధ్ర) పట్టభద్రులు సమాజాభివృద్ధి, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని గౌ. ఛాన్సలర్ మరియుఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు.శుక్రవారం తిరుపతి బైపాస్ రోడ్డు లోని పాలెం పల్లె దగ్గర ఉన్న డి ఎస్ ఆర్ పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు యోగి వేమన యూనివర్సిటీ 11,12,13,14 వ స్నాతకోత్సవం వేడుకల్లో గౌ. ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా ఏరో స్పేస్ ప్రముఖ శాస్త్రవేత్త డా. కోట హరినారాయణ, హానరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా.శేఖర్ సి. మాండే గారు హాజరు కాగా యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రో.బెల్లం కొండ రాజశేఖర్,యోగి వేమన యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ పద్మ ,ప్రొఫెసర్ మధుమూర్తి తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి,జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన,ఇతర జిల్లా అధికారులు హాజరయ్యారు.

ముందుగా ఏరో స్పేస్ శాస్త్రవేత్త మరియు సలహాదారు డా.కోట హరినారాయణ,సైంటిస్ట్ మరియు లీడర్ డా. శేఖర్ సి.మండేలకు యోగివేమన విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ లను గౌ.ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రదానం చేశారు.అనంతరం వివిధ సబ్జెక్టుల్లో ప్రతిభ చూపిన 176 మంది విద్యార్థులకు గౌ.ఛాన్సలర్ మరియు గౌ.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బంగారు పతకాలు అందజేశారు.70 మంది విద్యార్థులకు డాక్టరేట్ ల ప్రదానం చేశారు.2021, 2022, 2023, 2024 సంవత్సరాల్లో గ్రాడ్యుయేట్స్, పీజీ గ్రాడ్యుయేట్స్ పూర్తి చేసుకున్న 1,194 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం జరిగింది.మరో 11,664 మంది డిగ్రీ విద్యార్థులు కాన్వకేషన్ ద్వారా వారి డిగ్రీలకు అర్హత పొందారు.

ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ.కడప జిల్లా గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతమని తెలిపారు. ప్రముఖ తత్వవేత్తలు, కవులు,మేధావులు మరియు స్వాతంత్ర్య సమరయోధుల పుట్టినిల్లు అయిన ఈ జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దేవుని కడప, పెద్ద దర్గా మరియు సెయింట్ మేరీస్ కేథడ్రల్ వంటి పవిత్ర క్షేత్రాలు మత సామరస్యతలో ఈ ప్రాంత ప్రత్యేకతను ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు.ప్రఖ్యాత కవి, తత్వవేత్త మరియు సామాజిక సంస్కర్త యోగి వేమన పేరుతో స్థాపించబడిన యోగివేమనవిశ్వవిద్యాలయం విద్యా అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తోందని తెలిపారు.ఉన్నత విద్యా రంగంలో ఇటీవల అనేక మార్పులు చోటు చేసు కున్నాయని,జాతీయ విద్యా విధానం -- 2020 (ఎన్ఈపీ-2020) విద్యా వ్యవస్థలో సంస్కరణలకు దారితీసిందని చెప్పారు. విద్యార్థులను మరింత నైపుణ్యాలతో,సృజనాత్మకత తో మరియు పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం ఈ విధాన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఉన్నత విద్యాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని తెలిపారు.ఉన్నత విద్య కోసం ?1,39,289.48 కోట్ల బడ్జెట్ కేటాయించగా, అందులో ?55,727.22 కోట్లను ఉన్నత విద్యాభివృద్ధి కి వినియోగించనున్నట్లు చెప్పారు.మానవ మూలధనం,డిజిటల్ లెర్నింగ్ మరియు నైపుణ్యాభివృద్ధి వంటి ముఖ్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వ బడిందని తెలిపారు. భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలు మరియు ఆధునిక సాంకేతికతపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్ మానవాళి అభివృద్ధి,సమగ్ర వృద్ధి మరియు భూమి సంరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపు నిచ్చిందన్నారు.కృత్రిమ మేధస్సు అభివృద్ధి జీవితం లోని అనేక రంగాల్లో మార్పులకు దారి తీస్తుందని, అయితే మానవ విలువలు మరియు అనుభూతి కూడా సమానంగా ముఖ్యమని చెప్పారు.గత రెండు దశాబ్దాలు గా యోగి వేమన విశ్వవిద్యాలయం సాధించిన పురోగతి ప్రశంసనీయం అని ఆయన పేర్కొన్నారు. సమాజం మరియు పరిశ్రమల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠ్య ప్రణాళికలు మరియు బోధనా విధానాలను నవీకరిస్తూ విద్యార్థులకు జ్ఞానం మాత్రమే కాకుండా దానిని సమాజ ప్రయోజనాలకు ఉపయోగించే సామర్థ్యాన్ని కల్పించాలని విశ్వవిద్యాలయం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భం గా పతకాలు మరియు డిగ్రీలు అందుకున్న విద్యార్థులందరికీ ఆయన హృదయపూర్వక అభి నందనలు తెలియజేశారు పట్టభద్రులు తమ జీవితంలో ఎంచుకున్న రంగాల్లో నిబద్ధతతో,కష్టపడి పనిచేస్తూ విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. మీరు పొందిన డిగ్రీల నిజమైన విలువ మీరు మంచి మనుషులుగా,జ్ఞాన వంతమైన పౌరులుగా ఎదిగినప్పుడు మాత్రమే ఉంటుందని తెలిపారు. కవి యోగి వేమన చెప్పినట్లుగా కృషి మరియు సాధన ద్వారానే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హానరిస్ కాజా గౌరవ డాక్టరేట్ స్వీకరించిన డా.కోట హరి నారాయణ గారు మరియు డా. శేఖర్ సి.మాండే గారికి ఆయన అభినందనలు తెలిపారు.అలాగే వివిధ కోర్సుల్లో బంగారు పతకాలు మరియు డిగ్రీలు అందుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ బెల్లం కొండ రాజశేఖర్ కాన్వగేషన్ పొందిన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ వివిధ శాఖల ప్రొఫెసర్లు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి

బాన్సువాడ మార్చి 13 (విజన్ ఆంధ్ర). అభివృద్ధి కార్యక్రమాల్లో శుక్రవారం పాల్గొన్న మాజీ ఉమ్మడి నిజామాబాద్ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ నియోజక వర్గం వర్ని మండలం లో పలు ప్రారంభోత్సవాలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, ముస్లిం కుటుంబాల కు రంజాన్ తోఫా ల ను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. బాన్సువాడ నియోజక వర్గం వర్ని మండలం నెహ్రూ నగర్ గ్రామం లో ఎస్ డి ఎఫ్ నిధులు 30 లక్షల తో నిర్మించిన జనరల్ ఫంక్షన్ హాల్ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 40 లక్షలతో నిర్మించిన సి సి రోడ్ ల ను ప్రారంభించారు. వర్ని జనరల్ ఫంక్షన్ హాల్ లో వర్ని మండలం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 27 మంది లబ్ధిదారులకు 27,03,132/- రూపాయల చెక్కులను, రుద్రూర్ మండలం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ 21 మంది లబ్ధిదారులకు 21,02,436/- రూపాయల చెక్కులను మొత్తం 48 మంది లబ్ధిదారులకు 48,05,568/- రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వర్ని,రుద్రూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్ సమతావెంకట్ రెడ్డి



చేవెళ్ల,మార్చి 13 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు స్పందనతో వ్యవహరిస్తే అభివృద్ధి వేగవంతమవుతుందని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల నూతన ఆర్డీవో కె. పార్థసింహారెడ్డిని ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు త్వరితగతిన అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో పరిపాలన ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు. అనంతరం ఆర్డీవో పార్థసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పారదర్శకంగా విధులు నిర్వర్తించేందుకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్, నాయకులు విగ్నేష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థులు

మల్హర్, మార్చి 13 విజన్ ఆంధ్ర భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. బాస్కెట్ బాల్ లో సెలక్షన్ అయిన మెరుగు రామ్ చరణ్, కొమ్మెర శ్రీ చరణ్, మారమైన జ్యోతి, భూతం సాయి వర్షిని వీరు 10వ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలో ఈ నెల 20 నుండి 22వరకు వక్సన్ యూనివర్సిటీ హైదరాబాద్ లో పాల్గొననున్నారు. అదేవిధంగా అథ్లెటిక్స్ పోటీలో కొడారి యశస్విని, తేజస్విని వీరిద్దరూ హనుమకొండలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులను ఫిజికల్ డైరెక్టర్ పక్కల రాజబాబు ను, కోచ్ రఘువీరును, పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ పూర్ణచందర్ రావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పైన ఆధారాలు లేని ఆరోపణలు

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ



మల్హర్, మార్చి 13 విజన్ ఆంధ్ర : మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పై ఎలాంటి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ పిఎంశ్రీ నిధులు రూ 21 లక్షల రూపాయలు లూటీ జరిగిందని ఆరోపణలు చేస్తున్న కొంతమంది నాయకులు వారి సొంత ప్రయోజనాల కోసం వాళ్లకు సంబంధించిన వాళ్ల సామాజిక వర్గం ఉపాధ్యాయుడు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సీటును దక్కించుకోవాలని స్వార్థపూరితమైన ఆలోచనలు చేయడం సరైన పద్ధతి కాదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసరపు నరేష్ మాదిగ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూపాలపల్లి జిల్లాలో ఎనిమిది స్కూల్స్ లో పిఎంశ్రీ బడ్జెట్ వచ్చింది కానీ ఏ ఒక్క స్కూలు పైన మీరు ఆరోపణలు చేయకుండా ఎడ్లపల్లి మోడల్ స్కూల్ పైన చేయడం అనేది సరైన పద్ధతి కాదని అన్నారు. పిఎంశ్రీ నిధులు 2 1 లక్షలు అయితే అందులో సైన్సు ల్యాబ్, ఫస్ట్ ఫ్లోర్ టాయిలెట్స్ నిర్మాణం కోసం 13 లక్షలు ఖర్చువగా ప్రిన్సిపల్ 21 లక్షలు ఎలా ఖర్చు చేస్తారని ఎలా ఆరోపణలు చేస్తారని ప్రశ్నించారు. అలాగే ఎక్స్పోజింగ్ విజిట్కు రూ 2800 ప్రిన్సిపల్ ఒక్కడు ఎలా ఖర్చు పెడతారు మిగతా టీచర్స్ చూస్తూ ఊరుకుంటారా మొత్తం ఎన్ని టూర్స్ ఉన్నాయో అవి అన్ని సక్రమంగానే నిర్వర్తించారు అనే సమాచారం మాకు ఉందని డెవలప్మెంట్ స్పష్టంగా కనిపిస్తుందని ఇలా చాలా కార్యక్రమాలు జరుగుతున్నాయని మాకు సమాచారం ఉందన్నారు. ఇదంతా స్కూల్లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఒక వ్యక్తి చేస్తున్నాడని మాకు సమాచారం ఉంది ఆ వ్యక్తి ప్రిన్సిపాల్ కుర్చీ కావాలనే స్వార్థం కోసం ఇదంతా చేపిస్తున్నాడు అని ఆరోపించారు.

# నర్సాపూర్ మెయిన్ రోడ్డుపై అక్రమ ఆక్రమణల తొలగింపు

హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్ నుంచి చింతల్ కూరగాయల మార్కెట్ వరకు ప్రత్యేక చర్యలు -- జీడిమెట్ల సర్కిల్ అధికారులు పర్యవేక్షణ



కుత్బుల్లాపూర్, మార్చి 13 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్-55లో నర్సాపూర్ మెయిన్ రోడ్డుపై ఉన్న అక్రమ ఆక్రమణలను జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం తొలగించారు. రహదారులపై పెరుగుతున్న ఆక్రమణల కారణంగా వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుండటంతో ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. హ్యాపీ చిల్డ్రన్స్ హాస్పిటల్ నుంచి చింతల్ కూరగాయల మార్కెట్ వరకు రహదారి ఇరువైపులా ఏర్పడిన తాత్కాలిక షెడ్లు, దుకాణాల ముందుభాగంలో ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలు, రోడ్డు పైకి విస్తరించిన వ్యాపార సామగ్రిని అధికారులు తొలగించారు. ఈ చర్యలను జీడిమెట్ల సర్కిల్-55 డిప్యూటీ కమిషనర్ డి. శంకర్ సింగ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద మున్సిపల్ మేనేజ్‌మెంట్ (ఆఐపీ) విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కాశిఫ్ హుస్సేన్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి. సాయి లిఖిత సేన్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఆక్రమణలు తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది, యంత్ర సామగ్రిని వినియోగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రహదారులపై అక్రమ ఆక్రమణలు చేయకుండా వ్యాపారులు, ప్రజలు సహకరించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆక్రమణలు గమనించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ సౌలభ్యం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నిరంతరం తనిఖీలు కొనసాగిస్తామని తెలిపారు.

# సెస్ విద్యుత్ కార్మికుల 72 గంటల విధుల బహిష్కరణకు సర్పంచ్‌ల సంఘీభావం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల సెస్ విద్యుత్ కార్మికులు చేపట్టిన 72 గంటల విధుల బహిష్కరణ కార్యక్రమానికి ముస్తాబాద్ మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ మాచిట్టి లక్ష్మణ్ మరియు చికోడు గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు కార్మికుల పోరాటానికి తమ మద్దతు ప్రకటించారు.విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ హెల్పర్లు తమ న్యాయమైన హక్కులు సాధించుకోవడం కోసం చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజాప్రతినిధులు మద్దతు ఇవ్వడం హర్షణీయమని కార్మికులు పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారులు త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.ఈ సందర్భంగా సిఐటియు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మరియు అసిస్టెంట్ హెల్పర్లు తమ పోరాటానికి సంఘీభావం తెలిపిన చిప్పలపల్లి సర్పంచ్ మాచిట్టి లక్ష్మణ్, చికోడు సర్పంచ్ బొమ్మన ఆంజనేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు



# ?తానూర్ లో పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం: ఎంఈఓ నరేందర్

?తానూర్, మార్చి 13(విజన్ ఆంధ్ర): నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు మండల వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి (ఎంఈఓ) నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు, మండలంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 480 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన పేర్కొన్నారు, వీరిలో 272 మంది బాలురు, 208 మంది బాలికలు ఉన్నారు, జడ్పీహెచ్ఎస్ తానూర్ కేంద్రంలో 166 మంది, జడ్పీహెచ్ఎస్ ఎల్వి కేంద్రంలో 157 మంది, జడ్పీహెచ్ఎస్ భోసి కేంద్రంలో 157 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు, పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని, విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించామని ఎంఈఓ వివరించారు, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి



## అంగన్వాడీ కేంద్రంలో యూనిఫాంల పంపిణీ

మల్హార్, మార్చి 13 విజన్ ఆంధ్ర మండల కేంద్రమైన తాడిచెర్ల లోని అంగన్వాడీ 3వ సెంటర్, కాపురం అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు యూనిఫాంలను తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇందారపు చంద్రయ్య, ఇందరపు సారయ్య, అంగన్వాడీ టీచర్స్ తాండ్ర మన్నామ, శీలం ధనలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

**- సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు.**



అనంతగిరి, మార్చి 13 (విజన్ ఆంధ్ర): అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో ఎంజైరేగ్స్ నిధులు 8 లక్షల రూపాయలతో 2వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకుగ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి, సహాయ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సీసీ రోడ్డుశంఖుస్థాపన కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య, 2వ వార్డు సభ్యురాలు బుర్రా, భవానీ. మాజీ పిఎసిఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు గద్దె రఘు, కొల్లు సుబ్బారావు, చుండూరు మురళి, గుండ్లపల్లి వెంకన్న, దాములూరి మురళి, బుర్రా నాగమల్లేశ్వరరావు,నేరెళ్ళ నాగేశ్వరరావు, మేళ్ళచెర్వు చిన బిక్షం, గ్రామశాఖ అధ్యక్షుడు కంటు వేణు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

### మండల విద్యాశాఖ అధికారి పివి రమణ

చర్ల, మార్చి 13 (విజన్ ఆంధ్ర): మండల పరిధి లో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసి నట్లు మండల విద్యాశాఖాధికారి పి .వి .రమణ ఒక ప్రకటనలో తెలిపారు .మండలంలో మొత్తం 311 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 228 ,సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మంది వ్రాయనున్నారు .

ఇద్దరు చీఫ్ సూపర్నిడెంట్స్ ,ఇద్దరు డిపార్ట్మెంట్స్ ఆఫీసర్స్ ,3 కస్టోడియన్స్ తో పాటు 19 మంది ఇన్విజిలేటర్స్ ని పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ నియమించిందని ప్రకటించారు . పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటితో పాటు ,ఆరోగ్య కార్యకర్తలను నియమించి అన్నీ వసతులు కల్పించినట్లు తెలిపారు .జజ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరగనున్నాయి . ప్రశాంత వాతావరణం లో పరీక్షలు జరిగేందుకు పోలీస్ వారి సహకారం తీసుకొంటున్నామని , పరీక్ష కేంద్రాల వద్ద ఇతర వ్యక్తులు సంచరించ రాదనీ ,పరీక్షా సమయం లో జీరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని సూచించారు .

## డబుల్ బెడ్‌రూమ్ కేటాయింపుల్లో పారదర్శకత కావాలి: సబ్ కలెక్టర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతిపత్రం



బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత పాటించి అర్హులైన పేదలకు మాత్రమే ఇళ్లు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

బెల్లంపల్లి పట్టణంలో నిజంగా ఇళ్లకు అర్హులైన పేద కుటుంబాలు ఇంకా ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నాయని, అలాంటి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై పూర్తి స్థాయి విచారణ జరిపి పారదర్శకంగా జాబితాను ప్రకటించాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.

అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సల్ల కృష్ణవేణి, కాంపెల్లి రాజం, తిరుమల వాసు, దొంగల రాజకుమార్, ఆశాది మధు, నాయకులు ఈట రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## నిజాంపేట్‌లో రోడ్ల దుస్థితి, దోమల బెడద

### - తక్షణ చర్యలు కోరిన ఆకుల సతీష్ టీమ్

చేసింది. ఇటీవల ప్రధాన రహదారుల మరమ్మతుల కోసం నిర్వహించిన నిరసన కార్యక్రమం అనంతరం కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పనులు చేపట్టారని, ఇంకా పలు ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి యథాతథంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగిలిన అన్ని ప్రధాన రహదారుల మరమ్మతు పనులను కూడా తక్షణమే పూర్తి చేయాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి ఆకుల సతీష్ టీమ్ వినతిపత్రం సమర్పించింది. రహదారులు దెబ్బతినడం వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు రోజువారీగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అదేవిధంగా, ప్రాంతంలో పెరుగుతున్న దోమల సమస్యపై కూడా వారు అధికారుల దృష్టిని ఆకర్షించారు. నిజాంపేట్ సర్కిల్ పరిధిలో ఉన్న ఐదు చెరువుల్లో విస్తృతంగా పెరిగిన గుర్రపు డెక్క కారణంగా దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రజలు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల చెరువుల్లో పెరిగిన గుర్రపు డెక్కను తొలగించి దోమల నిర్మూలన కోసం ప్రత్యేకంగా స్ప్రే నిర్వహించాలని అధికారులను కోరారు. అలాగే జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం



ప్రతి వారానికి ఒకసారి దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం, రహదారి సమస్యల పరిష్కారం దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది. ఈ సమస్యలపై స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతూ నిజాంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి అధికారికంగా ఫిర్యాదు సమర్పించినట్లు వారు తెలిపారు.

## నేడే వైభవంగా శ్రీ కోదండ రాములవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### చర్ల మండలం లో కోదండ రాముల వారి ప్రథమ ఆలయం ఇదే

చర్ల , మార్చి 13 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, నాడు వెంకట్రావుపేటగా ప్రసిద్ధి చెందిన నేటి లింగాపురంపాడు గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామాలయం పునఃనిర్మితమై, నేడు (శనివారం) అత్యంత వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన జరుపుకోనుంది. మార్చి 12న ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భాగంగా, ఈరోజు ఉదయం 9 గంటల 06 నిమిషాలకు సీతారామలక్ష్మణ ఆంజనేయ స్వామి సహిత ధ్వజస్తంభ, సిద్ధివినాయక, యంత్ర మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించనున్నారు.

ఆలయ చారిత్రక నేపథ్యం

ఈ ఆలయానికి దాదాపు 150 ఏళ్ల ఘన చరిత్ర ఉందని. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం గ్రామానికి చెందిన ప్రముఖ జమీందారు ముత్యాల వెంకటస్వామి 1875వ సంవత్సరంలో ఈ ఆలయాన్ని నిర్మించారని.

దైవ సంకల్పంతో అప్పట్లో అడవిలో విగ్రహాలు ఉన్నాయని ఇద్దరు గోవుల కాపరులు చెప్పిన సమాచారంతో వెతికిన వెంకటస్వామి కి శ్రీ సీతారామలక్ష్మణుల విగ్రహాలు లభ్యమయ్యాయని ,ఆ విగ్రహాలనే ప్రతిష్టించి ఆయన కోదండ రామాలయాన్ని నిర్మించారు అని వారి కుటుంబీకులు చెప్పుకొస్తున్నారు, జమీందారు వెంకటస్వామి కేవలం భక్తుడిగానే కాక, ఈ ప్రాంతానికి ఆధునిక వ్యవసాయాన్ని పరిచయం చేసిన వ్యక్తిగా పేరుగాంచారు. 1917లోనే లండన్ నుండి 'డెక్టల్ ట్రాక్టర్'ను తెప్పించి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారు వారి వంశీకులు తెలియజేస్తున్నారు. అయితే చర్ల మండలంలో ఎంతో చరిత్ర కలిగిన గాధలతో కూడినటువంటి ఈ రామాలయం ప్రథమమైనటువంటి రామాలయం గా చర్ల ఆధ్యాత్మిక ప్రతిష్టకు నిలవగా ఉంటుందని కోదండ రాముల వారిని కొలిచే భాగ్యం మండల ప్రజలకు కలగనుందంటూ ఆలయ కమిటీ తెలియజేశారు.

పునర్నిర్మాణం – పునఃప్రతిష్ట:

కాలక్రమేణా పురాతన ఆలయం శిథిలావస్థకు చేరడంతో, వెంకటస్వామి వంశస్థులు మరియు గ్రామస్థులు కలిసి ఆలయాన్ని పునరుద్ధరించాలని సంకల్పించారు. జమీందారు ఆశయాలకు అనుగుణంగా, నేడు అత్యంత శాస్త్రోక్తంగా కొత్త విగ్రహాలను, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.

# సమిష్టి ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి



## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు
# "ఈద్ కా తోఫా" పంపిణీ

### కుత్బుల్లాపూర్‌లో కొంపల్లి, బహదూర్‌పల్లి మసీదుల వద్ద కాంగ్రెస్ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ

**- రంజాన్ సోదరభావం, సేవాభావానికి ప్రతీక అని వ్యాఖ్య**

కుత్బుల్లాపూర్, మార్చి 13 (విజన్ ఆంధ్ర): రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈద్ కా తోఫా" (రంజాన్ కానుక) పథకం కింద పంపిణీ కార్యక్రమం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి, బహదూర్‌పల్లి మసీదులలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి హాజరై అర్హులైన ముస్లిం కుటుంబాలకు ఈద్ కా తోఫాలను పంపిణీ చేశారు. మసీదుల ద్వారా ఎంపిక చేసిన కుటుంబాలకు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద, అవసరమైన కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు షైక్ ఇబ్రహీం, పూర్ణచందర్ రావు, జయభేరి గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, కుంట శ్రీనివాస్, మసీదు కమిటీ అధ్యక్షులు మహ్మద్, సభ్యులు షైక్ ఖాదీర్, సలీం, మైబలి, జహంగీర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

### -- బీసీ కాలనీలో విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రిషన్ సమావేశం



కారేపల్లి,మార్చి13(విజన్ ఆంధ్ర ) సమిష్టి ప్రణాళికతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ అన్నారు. శుక్రవారం కారేపల్లి బీసీ కాలనీలో ఆరోగ్యశాఖ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మేదరి ప్రతాప్ ( టోనీ) హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...గ్రామం ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని,గ్రామంలో అనారోగ్యాలు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని అన్నారు.రోగ కారక క్రిములు శరీరంలోకి ప్రవేశించినప్పుడు దానికి తగిన విధంగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు రక్త పరీక్షలు,టిబి,బిపి,షుగర్ టెస్టులతో పాటు మహిళలు వారి ఆరోగ్యరీత్యా రాబోయే రోజుల్లో అనారోగ్యానికి గురి కాకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని దీనికి ఆసుపత్రిలో ఉచితంగానే ట్రీట్మెంట్ లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టెస్టులతో పాటు డాక్టర్ సలహాలు సూచనలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఆర్జీకేర్లింక్ వర్కర్ స్కీం లింకు వర్కర్ ఆదర్శ శంకర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వస్తుంది దాని నివారణ మార్గాలు వివరించి ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరీక్షలు చేయించుకోవాలని, హెచ్ఐవి బాధితులకు ప్రభుత్వము ఉచిత మందులతోపాటు పెన్షన్ కూడా వర్తింప చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి,సూపర్వైజర్ సరస్వతి,హెడ్ మాస్టర్ విజయలక్ష్మి,వార్డు మెంబర్ రావుల రాజశేఖర్ ఏఎన్ఎం అనిత,వర్కర్లు కే.సరస్వతి,బి.కుమారి ఆదేర్ల దేవకరుణ,జంగ కళ్యాణి,అంగన్వాడి టీచర్ రఘుపతి,బేబీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 15 ఆర్థిక సంఘం నిధుల ఖర్చు...

### ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్...

విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 13) 15 ఆర్థిక సంఘం నిధుల వినియోగం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చేపట్టి గ్రామాల అభివృద్ధికి గ్రామ ప్రథమ పౌరులు, సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్ సర్పంచులకు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2023-2024,2024-2025 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించి క్షేత్రస్థాయిలో సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం జిపిడిపి పనుల ప్రకారం పనులను చేపట్టాలి, గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలో చర్చించి గ్రామసభలో తీర్మానం చేపట్టాలన్నారు గ్రామాల్లో శాశ్వత గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనం, ఆరోగ్యం మౌలిక సదుపాయాల కోసం సబ్ సెంటర్ల నిర్మాణం, పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించుటకు 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వినియోగించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని అవగాహన సదస్సులో సర్పంచులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో తాసిల్దార్ కే సురేఖ ,ఎంపీ ఓ ల్కొండ కృష్ణ ప్రసాద్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులపై దాడి...

### -గుర్తింపు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్




చేవెళ్ల,మార్చి 13 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లోని గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులపై జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాశాలలో కన్సాలిడేషన్ ఫీజు పేరుతో విద్యార్థుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై జేఎన్టీయూకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసిన విద్యార్థులపై యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు దిగిందని ఆరోపించారు. వైస్ ప్రిన్సిపాల్ అహ్మద్ జీషన్, సహాయకుడు మల్లేష్ కలిసి అధ్యాపకుల సమక్షంలో విద్యార్థులను గదిలో బంధించి దాడి చేసినట్లు పేర్కొన్నారు. సివిఎస్ఈ మూడో సంవత్సరం విద్యార్థులు మహమ్మద్ సాదిక్, వి క్రితిక్ రెడ్డి, హైమత్ అబ్రార్, నితీష్ కుమార్, సంతోష్‌తో పాటు సివిఎస్‌డీ మూడో సంవత్సరం విద్యార్థులు ఉదయ్, హజరత్‌లపై దాడి జరిగినట్లు తెలిపారు. జేఎన్టీయూ అధికారులు కూడా కళాశాలతో కుమ్మక్కై అధిక ఫీజులు వసూలు చేయడానికి సహకరిస్తున్నారని విమర్శించారు. విద్యార్థులపై దాడికి పాల్పడిన బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కళాశాల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకుడు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్, అధ్యక్షుడు రేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ జేఏసీ జిల్లా అధ్యక్షులు హౌస్ అరెస్ట్

ముధోల్:13 మార్చ్ :విజన్ ఆంధ్ర.: హైదరాబాద్ పట్టణంలోని దిల్ సుక్ నగర్ నిరుద్యోగ మిలియన్ మార్చ్ లో భాగంగా ధర్నాకు వెళ్లకుండా పోలీసులు రాత్రి 4 గంటలకు ముందస్తుగా జిల్లా జేఏసీ నిరుద్యోగ అధ్యక్షులు కొత్తూరు శంకర్ ను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కొత్తూరు శంకర్ మాట్లాడుతూ రెండు లక్షల ఉద్యోగాల సాధన కోసం మిలియన్ మార్చ్ ను నిరుద్యోగ యువకులు కలిసి పోరాడుతారన్నారు. ఈ పోరాటాన్ని ఆపివేయాలని చేస్తే ప్రభుత్వం కూలిపోయే రోజు వస్తుందని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని పక్క దారి మళ్లించారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు యమపాశంలో మారయని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆదుకోవాలన్నారు. లేనియెడల ధర్నాలు రాస్తారోకోలు చేసి మరో తెలంగాణ ఉద్యమ నియామక కోసం పెద్ద ఎత్తున పోరాడు తామన్నారు.



# మున్సిపల్ కౌన్సిలర్లకు ఘన సత్కారం...

బోధన్,మార్చి13 (విజన్ ఆంధ్ర) : బోధన్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లను బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన ముషీర్ బాబా, గుమ్ముల అశోక్ రెడ్డి, లక్ష్మీలకు మాజీ ఎమ్మెల్యే షకీల్ నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పట్టణంలోని 38వార్డుల సమస్యలపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెంజర్ గంగారాం, బీర్కూర్ శంకర్, జె.శంకర్ గౌడ్, రవి శంకర్ గౌడ్, మాసుల శ్రీనివాస్, అడ్లూరి నరేష్, శివ, కన్ను గౌడ్, షేర్ఫ్, రవి, జాకీర్ తదితరులు ఉన్నారు.



# రెట్టింపు మోతాదు కంటి చుక్కల టీకాతో కోళ్ల మరణాలకు చెక్

## - అసిస్టెంట్ డైరెక్టర్ డా, పి పెంటయ్య.



కోదాద, మార్చి 13 (విజన్ ఆంధ్ర): కోదాడ పట్టణం పరిసర ప్రాంతాల్లో గత నెలలో అకస్మాత్తుగా రోగాలతో చనిపోతున్న కోళ్లకి వివిధ ఔషధాలతో అందించిన వైద్యం ఫలించి మరణాలు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా సర్జికల్ స్పిరిట్ వైద్యం లో చేర్చాక సత్ఫలితాలు వచ్చాయి. కొన్ని ప్రాంతాల్లో కొళ్ల మరణాలు తిరిగి ప్రారంభం అవ్వగా అశోక్ నగర్ నుండి జబ్బు సోకిన కోళ్లను ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకు వచ్చారు. కోళ్లను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య, హైదరాబాద్ లోని కోళ్ల ప్రత్యేక వైద్యనిపుణుల సలహాలు తీసుకొని కొక్కెరరోగానికి చిన్న వయస్సులో అందించే చుక్కల టీకాలు రెట్టింపు మోతాదు గా రెండు చుక్కలు కంట్లో వేసి వైద్యం అందించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ గతం లో జబ్బుసోకడానికి ముందే టీకాలు వాడే పరిస్థితి. ఒక వేళ జబ్బు సోకాక టీకా వేస్తే కోడి శరీరంలో వైరస్ తీవ్రత పెరిగి కోళ్లు త్వరగా మరణిస్తాయని టీకా తిరిగి వేయకుండా ఉండే పరిస్థితి ఉండేది అన్నారు. కానీ మారుతున్న కాలానుగుణ మార్పులు, ముల్లును ముల్లు తోనే తీయాలనే సామెత ప్రకారం 5 రోజుల నుండి ఎంత వయస్సు ఉన్న కోడికైనా ఆరోగ్యంగా ఉన్నా జబ్బుతో ఉన్నా కోడి పిల్లలకు వేసే ఎఫ్ 1 లసోటా టీకా చుక్కలను ఒకటి బదులుగా రెండు చుక్కలు వేస్తే కోళ్ల మరణాలు అరికట్టవచ్చని ఈరోజునుండి కోదాడ పరిసరాల్లో ఉన్న కోళ్ళకి కంట్లో రెండు చుక్కల టీకా వేయించవలసినదిగా పెరటి కోళ్ల పెంపకం దారులకు సూచిస్తున్నామని తెలిపారు. కోసుకొని తినే కోడే కదాని అలసత్వం వహిస్తే కోడికి 32 వేల చొప్పున పది కోళ్లున్న రైతుకి మూడు లక్షల పైన నష్టం వాటిల్లుతుందని, కొంచెం శ్రద్ధ తో సకాలంలో వైద్యంతో లక్షల సంపద కాపాడుకొచ్చని అన్నారు చికిత్సా కార్యక్రమములో సిబ్బంది చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో తాగునీటి సంక్షోభం

### - జలమండలి కార్యాలయం ఎదుట కాలనీవాసుల ఆందోళన

### కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో నీటి సరఫరా దెబ్బతింది: మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆరోపణ



కుత్బుల్లాపూర్, మార్చి 13 (విజన్ ఆంధ్ర): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్.జి.కే కాలనీలో గత రెండు నెలలుగా సరైన నీటి సరఫరా జరగడం లేదని ఆరోపిస్తూ కాలనీవాసులు శుక్రవారం జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ కాలనీవాసులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలుకుల జగన్ మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభ దశలోనే ప్రజలకు తాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి రెండు రోజులకు ఒకసారి మూడు గంటలపాటు నిరంతరంగా మంచినీటి సరఫరా జరిగేదని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటి సరఫరా మూడు రోజులకు ఒకసారి మాత్రమే జరుగుతోందని, అది కూడా కేవలం గంటపాటు మాత్రమే అందుతున్నట్లు తెలిపారు. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మార్చి నెలలోనే తాగునీటి కొరత ఇలా ఉంటే, ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశముందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సమస్యను పరిష్కరించి కాలనీవాసులకు సమయానికి తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ధర్మపురి అంజయ్య, నాయకులు భూపతి రెడ్డి, పరశురాములు, వెంకటస్వామి గౌడ్, నరసింహారెడ్డి, హనుమంతు, బ్రహ్మచారి, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## పంచలింగాల్ పాఠశాలలో

# ఘనంగా 'స్వయం పరిపాలన దినోత్సవం'




?మర్పల్లి మార్చి 13 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని పంచలింగాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరినీ అబ్బురపరిచారు. ఉపాధ్యాయుల బాధ్యతలను స్వీకరించిన విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన పరిపాలన అందించి శభాష్ అనిపించుకున్నారు.

?అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవులు అధ్యక్షతన ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు, అలాగే బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఉపాధ్యాయులుగా అద్భుతంగా రాణించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్, ఏపీపీసీ చైర్మన్ జగదాంబ, సీఆర్పీ మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు నవీన, మల్లేశం, బాలమణి, దివ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పది పరీక్షల 'పోరు'కు సై.. గెలుపు బాటలో ముందడుగు వేయ్!

### - మండల బీసీ యువజన అధ్యక్షుడు మల్లేష్ యాదవ్ స్ఫూర్తిదాయక పిలుపు



పెన్ పహాడ్, మార్చి 13( విజన్ ఆంధ్ర) :"పదవ తరగతి పరీక్షలు మీ భవిష్యత్తుకు తొలి మెట్టు.. ఆత్మవిశ్వాసమే మీ ఆయుధంగా పరీక్షా గదిలోకి అడుగుపెట్టండి" అని పెన్ పహాడ్ మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడు దూబని మల్లేష్ యాదవ్ పిలుపునిచ్చారు. నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పత్రికా విలేకరులతో మాట్లాడారు.

విద్యార్థులు ఏడాది కాలంగా పడిన కష్టాన్ని ఫలితంగా మార్చుకునే సమయం ఆసన్నమైందని, పరీక్షలంటే భయం వదిలి పండుగలా భావించాలని ఆయన ఆకాంక్షించారు. పరీక్షా కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత చిత్తంతో సమాధానాలు రాయాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలపై మార్కుల వేటలో అనవసర ఒత్తిడి తీసుకురాకుండా, వారికి ధైర్యాన్ని నింపి ఉత్సాహంగా పరీక్షలకు పంపాలని కోరారు. పెన్ పహాడ్ మండల విద్యార్థులందరూ అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో మండలానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవ తరగతిలో ఉత్తమ మార్కులను సాధించాలి

ముధోల్: మార్చి 13:విజన్ ఆంధ్ర : పదవ తరగతిలో విద్యార్థులు ఇష్టపడి చదివి ఉత్తమమైన మార్కులను సాధించాలని అష్ట సర్పంచ్ లావణ్య-శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండలం అష్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను గ్రామ సర్పంచ్ సందర్శించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ప్రోత్సాహం అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించా రు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న టాయిలెట్ పనులను పరిశీలించా రు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత వారికి సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యా హ్న భోజనం గురించి అడిగి తెలు సుకున్నారు. పాఠశాలలో నిర్వహి స్తున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమం గురిం చి కూడా వివరాలు తెలుసుకుని పిల్లలకు పోషకాహారం అందించ డంపై దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎగ్జామ్ సెంటర్ ఆ ఫీసర్ దివ్య మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సురుగుల సావిత్ర కోటయ్య, మండల విద్యాధికారి రమణ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యా యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఇంట్లో చోరీకి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు..

విజన్ ఆంధ్రా దౌల్తాబాద్ మండల ప్రతినిధి మార్చి 13: వికారాబాద్ జిల్లా:దౌల్తాబాద్ మండలం తిరుమలపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి కుంద్రు వెంకటయ్య ఇంట్లో చోరీకి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు..

ఘటన స్థలానికి చేరుకొని విచారణ అనంతరం, మూడున్నర తులాల బంగారం, కొంత నగదు చోరీకి గురైనట్లు తెలిపిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు

# సీతారాంపురం రైతు ఇంట్లో చోరీ

-- లక్ష 18 వేల రూపాయలు అపహరణ

-- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



కారేపల్లి,మార్చ్ 13(విజన్ ఆంధ్ర) కారేపల్లి మండలం సీతారాంపురంలో ఒక రైతు ఇంట్లో గురువారం అర్ధరాత్రి దొంగతనం జరిగింది. బాధిత రైతు నాగండ్ల నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. వేసవికాలం కావడంతో తాను తలుపులు వేసి ఆరు బయట నిద్రించానన్నారు. తన భార్య విజయలక్ష్మి ముచ్చర్ల బంధువుల ఇంటికి వెళ్లిందని,తాను ఒక్కడినే ఉన్నందున ఆరు బయట పడుకున్నానన్నారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో మూత్ర విసర్జన కోసం తాను లేవగా,ఇంటి తలుపులన్నీ తెరిచి ఉన్నాయని,అనుమానం వచ్చి బీరువా దగ్గరకు వెళ్లి చూడగా,అందులో దాచిన,ఇటీవల జామాయిల్ అమ్మగా వచ్చిన లక్ష 18 వేల రూపాయలు చోరీకి గురయ్యాయని ఆవేదనగా తెలిపారు.దొంగలు మాస్టర్ కీ తో డబ్బు మాయం చేసి ఉంటారని,తెలిసిన వారే ఈ పని చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.ఈ విషయమై శుక్రవారం కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు నాగండ్ల నాగేశ్వరరావు తెలిపారు.

# చిల్వూరుగుట్టను తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దుతా



-- 10కోట్లతో ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

-- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 13, (విజన్ ఆంధ్ర) :చిల్వూరుగుట్టను తెలంగాణ తిరుపతిగా తీర్చిదిద్దుతానని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్వూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పాలక వర్గం చైర్మన్ గా పొట్లపల్లి శ్రీధర్ రావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్ గా రెండవసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీధర్ రావు భక్తి భావంతోనే కాకుండా సేవా భావంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. చిల్వూర్ బుగులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నంత అనుభూతి కలుగుతుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి 10కోట్లతో మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా హద్దులు నాటి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మి ప్రసన్న, పాలక వర్గ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మరెడ్డిగూడెంలో లాండ్రి షాప్‌ను ప్రారంభం చేసిన సర్పంచ్

చౌటకూర్ మార్చి 13( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండలం బొమ్మరెడ్డి గూడెం గ్రామం లో శుక్రవారం నాడు లాండ్రి దుకాణం ను గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఉప సర్పంచ్ రజిని గోపాల్ లు ప్రారంభం చేశారు గ్రామ ప్రజలు ఇలాటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు గోపాల్, సుభాష్పంచాయతీ కార్యదర్శి నరేష్ , కిట్టు, సర్వన్ నాయక్, శంకర్ నాయక్, హరి సింగ్, అంజయ్య, శ్రీనివాస్, అశోక్,బద్రీనాథ్, మెహన్ దేవిదాస్, హరిలాల్ లు పాల్గొన్నారు



# ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 15 ఆర్థిక సంఘం నిధుల ఖర్చు...

## ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చి 13) :15 ఆర్థిక సంఘం నిధుల వినియోగం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చేపట్టి గ్రామాల అభివృద్ధికి గ్రామ ప్రథమ పౌరులు, సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోల్కొండ కృష్ణ ప్రసాద్ సర్పంచులకు సూచించారు. శుక్రవారం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 2023-2024,2024-2025 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ అవగాహన సదస్సు నిర్వహించి క్షేత్రస్థాయిలో సర్పంచులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం జీపీడీపీ పనుల ప్రకారం పనులను చేపట్టాలి, గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభల్లో చర్చించి గ్రామసభలో తీర్మానం చేపట్టాలన్నారు గ్రామాల్లో శాశ్వత గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనం, ఆరోగ్యం మౌలిక సదుపాయాల కోసం సబ్ సెంటర్ల నిర్మాణం, పాఠశాలలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించుటకు 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వినియోగించి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని అవగాహన సదస్సులో సర్పంచులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో తాసిల్దార్ కే సురేఖ ,ఎంపీ ఓ ప్రభాకర్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో చైన్ స్నాచింగ్ కేసు ఛేదన

## - ఐదుగురు నిందితుల అరెస్ట్

తిమ్మాపూర్ మార్చి 13 విజన్ ఆంధ్ర : తిమ్మాపూర్ మండల పరిధిలో సంచలనం సృష్టించిన ఆర్ఎంపి (=ప్రీ) వైద్యుడిపై దాడి, చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కారు, బంగారు గొలుసు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.

గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య (56) ఆర్ఎంపిగా పనిచేస్తున్నారు. నిందితుల్లో నలుగురు స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాగా, ఒకరు పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు. వీరు జల్సాలకు అలవాటు పడి, గతంలో అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజీకి సంబంధించి యజమానికి చెల్లించాల్సిన రూ. 40,000/-ల కోసం దొంగతనానికి పథకం వేశారు. ఒంటరిగా తిరిగే కొమురయ్య మెడలోని బంగారు గొలుసును లక్ష్యంగా చేసుకుని, మార్చి 11న కరీంనగర్‌లో ఒక స్విఫ్ట్ డిజైర్ కారును అద్దెకు తీసుకుని మాటు వేశారు

మార్చి 11వ తేదీ రాత్రి 11:30 గంటల సమయంలో కొమురయ్య నేదునూర్ నుండి తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా, నిందితులు కారులో వెంబడించారు. నేదునూర్ శివారులోని మామిడి తోట వద్ద



అతడిని అడ్డుకుని, కళ్ళలో కారం చల్లి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఆయన మెడలోని తులం బంగారు గొలుసు మరియు రూ. 1,000/- నగదు దోచుకుని పరారయ్యారు.

పోలీసుల దర్యాప్తు- అరెస్ట్:

ఈ ఘటనపై సిపి ఆదేశాల మేరకు ఏసిపి కరీంనగర్ రూరల్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సి.ఐ. మరియు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. నేడు (మార్చి 13) ఉదయం 8:00 గంటలకు ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడమే కాకుండా, కోహెడ మండలంలో ఒక కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు కూడా ఒప్పుకున్నారు.

అరెస్టయిన నిందితులు:

పెనుగొండ అబినెజర్ (19), గుండ్లపల్లి

పంబాల నాగరాజు (19), గుండ్లపల్లి

గుజ్జేటి మధువర్ధన్ (19), బొట్లవనపర్తి (పెద్దపల్లి జిల్లా)

మాచర్ల రామ్ చరణ్ గౌడ్ (19), సుస్తులాపూర్

మరో బాల నిందితుడు

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు (టీజీ08-జుఖీ-3389)

ఒక తులం బంగారు గొలుసు (విలువ సుమారు రూ. 1,00,000/-)

4 మొబైల్ ఫోన్లు

రూ. 1,000/- నగదు

ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసిపి కరీంనగర్ రూరల్ విజయ కుమార్, తిమ్మాపూర్ సి.ఐ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. కాలనీ ఎస్.ఐ అన్వర్, మరియు కానిస్టేబుళ్లు రాఘవ, ఆకాష్, అనిల్ కుమార్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కొనసాగుతున్న నిర్మాణ పనులు

**-రూ.1 కోటితో 11 ప్రభుత్వ స్కూళ్లలో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్లు**

**- కొనసాగుతున్న పనులు.. మారనున్న ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు**



దౌల్తాబాద్, మార్చ్ 13(విజన్ ఆంధ్ర): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025--26 ఆర్థిక సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల కింద రూ.1 కోటి రూపాయలతో 11 ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు జారీ అయ్యాయి. ఈ పనులకు సంబంధించి అధికారులు ఇప్పటికే చర్యలు ప్రారంభించగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకొని ఈ పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అనేక పాఠశాలలకు కాంపౌండ్ వాల్‌లు లేకపోవడం వల్ల పశువులు పాఠశాల ఆవరణలోకి రావడం, భద్రతా సమస్యలు ఏర్పడడం జరుగుతోంది. విద్యార్థులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కాంపౌండ్ వాల్‌ల నిర్మాణం చేపట్టడం ద్వారా పాఠశాలల భద్రతను మెరుగుపరచాలని అధికారులు భావిస్తున్నారు. అదేవిధంగా పలు పాఠశాలల్లో టాయిలెట్ సదుపాయాలు సరిగా లేకపోవడం లేదా పాడైపోవడం వల్ల విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం ద్వారా విద్యార్థులకు శుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడటానికి సహాయపడనుంది.

**-మారనున్న పాఠశాలల రూపురేఖలు**

ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. కాంపౌండ్ వాల్‌లు, టాయిలెట్లతో పాఠశాలలు శుభ్రంగా, సురక్షితంగా మారి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించబడనుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసం పెరిగి, విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగే అవకాశముందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

- పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణాలు కొనసాగుతున్నాయి

**- పంచాయతీ రాజ్ ఏఈ రామ్ కుమార్**

-ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పలు పాఠశాలల్లో కాంపౌండ్ వాల్ పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. పనులు నాణ్యతతో పూర్తి చేసేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాం. పనులు పూర్తయిన తర్వాత పాఠశాలల్లో భద్రత మరింత మెరుగవుతుందని విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# రోస్టర్ పాయింట్ల విధానం వల్ల మాల ఉద్యోగులు విద్యార్థులు నష్టపోతున్నారు

**ప్రభుత్వం పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, వెన్న రాజు విజ్ఞప్తి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 13 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆరె కిశోర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, వెన్నరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడి అంజయ్య మాట్లాడుతూ రోస్టర్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునర్ పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్లలో అమలవుతున్న రోస్టర్ పాయింట్ల విధానం వల్ల మాల విద్యార్థులు,మాల ఉద్యోగులు నష్టపోతున్న పరిస్థితిని ప్రభుత్వం సమీక్షించాలని కోరారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో మాలలకు జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాల్లో కులం పేరు స్పష్టంగా లేకపోవడం సమస్యగా మారిందన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం వచ్చినప్పటికీ ఇప్పటివరకు కుల ధ్రువీకరణ పత్రాల్లో గాని మీ సేవ సేవల్లో గానీ మాల అనే పేరు కనిపించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల హక్కులను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి డిమాండ్లు తెలుపుతూ ప్రమోషన్లలో అమలవుతున్న రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలి,మాలలకు న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, కుల ధృవీకరణ పత్రాల్లో "మాల కులం పేరు స్పష్టంగా నమోదు చేయాలి,మీ సేవలో మాల కులం వివరాలు సరిగా చూపించేలా మార్పులు చేయాలి,మాల విద్యార్థులు, ఉద్యోగులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు రూపొందించాలి,ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి మాల సమాజానికి న్యాయం చేయాలని మేడి అంజయ్య కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా అధ్యక్షులు జాల శ్రీనివాస్, సైదాపూర్ మండల నాయకులు విరంగి సాయి, హుస్నాబాద్ జై భీమ్ సైనిక దళ్ అధ్యక్షులు దుండ్రా సుమన్, హుస్నాబాద్ మండల నాయకులు సుంకే రమేష్ తదితర మాల కుల బాంధవులు పాల్గొన్నారు.



# ఖనిలో డ్రగ్స్, సైబర్ నేరాలు

# రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**-మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి**

**-రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

గోదావరిఖని మార్చ్-13(విజన్ ఆంధ్ర) : గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల భాగంగా పిల్లల భద్రత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... మత్తు పదార్థాలకు బానిసలైతే భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు.

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... యువత తమలోని శక్తిని చదువు, క్రీడలు, సమాజ అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని తెలిపారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అలాంటి కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

అలాగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపవద్దని సూచించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఓటీపీలు ఎవరికీ ఇవ్వవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం డ్రగ్స్ దుష్ప్రభావాలపై పాటల ద్వారా అవగాహన కల్పించగా, అనంతరం పాల్గొన్నవారు డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్, అనూష,పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# క్లిష్టమైన శస్త్రచికిత్సలకు కేంద్రంగా మారిన పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి

**-గర్భసంచి--మూత్రాశయం గడ్డను తొలగించిన వైద్యులు**

**-భుజం టెండన్ రిపేర్‌కు ఆర్థోస్కోపిక్ శస్త్రచికిత్స**

**-యువతి మోకాలి అంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ ఆపరేషన్ విజయవంతం**

**-వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్**

పెద్దపల్లి మార్చి-13(విజన్ ఆంధ్ర) పెద్దపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో వైద్యులు శుక్రవారం అరుదైన మరియు క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. పెద్దకల్వలకి చెందిన 51 ఏళ్ల మహిళ తీవ్ర కుడివైపు కడుపు నొప్పితో ఆసుపత్రికి రావడంతో పరీక్షలు నిర్వహించగా గర్భసంచిలో మూడు గడ్డలు, అలాగే గర్భసంచి--మూత్రాశయం మధ్య పెద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించారు. వైద్యులు అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించి సమస్యను తొలగించారు.

చందపల్లికి చెందిన 45 ఏళ్ల మహిళ కుడి భుజం సుప్రాస్పినేటస్ టెండన్ పాక్షికంగా తెగిపోవడంతో ఆర్థ్రోస్కోపిక్ విధానంలో సుచర్ ఆంకర్ సహాయంతో టెండన్ రిపేర్ చేశారు.

అలాగే రామగుండానికి చెందిన 19 ఏళ్ల యువతికి ఎడమ మోకాలి అంటీరియర్ క్రూసియేట్ లిగమెంట్ పూర్తిగా చీలిపోవడంతో సెమిటెండినోసస్--గ్రాసిలిస్ గ్రాఫ్ట్ మరియు ఎండోబటన్ ఫిక్సేషన్ ఉపయోగించి ఆర్థ్రోస్కోపిక్ పునర్నిర్మాణ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు.

ఈ శస్త్రచికిత్సల్లో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, ఆర్థోపెడిషియన్ డాక్టర్ శశికాంత్, డాక్టర్ వినయ్ కుమార్, జనరల్ సర్జన్ డాక్టర్ విష్ణుచంద్రిక, అనస్తీషియా నిపుణులు డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భవాని పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ కూడా పాల్గొని వైద్య బృందాన్ని అభినందించారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో పరీక్షలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ మరియు రూట్ కెనాల్ సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఆసుపత్రిలో అందుతున్న అన్ని సేవలు ఉచితమని, ఎవరైనా డబ్బులు అడిగినా లేదా శుభ్రత, ఇతర సమస్యలు ఉన్నా నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అవసరమైతే ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో కూడా నమోదు చేయవచ్చని పేర్కొన్నారు.



## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

### నిత్యావసరాల సరుకుల కిట్టు అందజేస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి,మార్చ్ 13(విజన్ ఆంధ్ర) పేద ముస్లిం కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ శుక్రవారం రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునే విధంగా నిత్యవసరాలతో కూడిన చెట్టును అందజేయడం జరిగిందని అన్నారు. రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికి అందగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. ఖలీల్ ఉల్లా ఖాన్, మోషిన్, షేక్ సద్దాం, షేక్ అజార్, షేక్ ఫెరోజ్, షేక్ ముస్తాన్, ఎండి రియాజ్, షేక్ ఫకీరమ్మ, షేక్ అబ్దుల్ వాహబ్, షేక్ తోహిన్ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

చేవెళ్ల,మార్చి 13 (విజన్ ఆంధ్ర): రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డ్ దామరగిద్దలో రాంచందర్, హనోక్ ఆనంద్, భీంరాజ్, ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఓ ఫామ్ హౌస్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తమ వంతుగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు మద్దెల శ్రీనివాస్, తాలపల్లి నర్సిములు, మధుసూదన్ రెడ్డి, అడ్వకేట్ గోపాల్ గౌడ్, టీచర్ అంజయ్యతో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## రైతులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి: ఆత్మ చైర్మన్ సత్తయ్య

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 13 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం గురజాల గ్రామంలోని రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ చైర్మన్ సత్తయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లబ్ది చేకూరే విధంగా ప్రభుత్వం ఆత్మ ద్వారా అన్ని మండలాల్లో పెద్ద ఎత్తున శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు.

కేకేవీ శాస్త్రవేత్త స్రవంతి ఉద్యానవన పంటల్లో ప్రస్తుతం వస్తున్న చీడపీడలు మరియు వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. బెల్లంపల్లి ఉద్యానవన అధికారి అర్చన మామిడి పంటలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు.

మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్ సేంద్రియ సాగు విధానాల ప్రాముఖ్యతను రైతులకు వివరించగా, ఏ.డి.ఏ రాజా నరేందర్ వరిలో చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు, చీడపీడల నివారణ మార్గాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు శ్రీను, తిరుపతి తదితరులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు



# ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందాం

### -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 13, (విజన్ ఆంధ్ర) : నూతనంగా ఏర్పడ్డ స్టేషన్ ఘన్‌పూర్ మిన్సిపాలిటీని ఉమ్మడి కృషితో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ 2026 -27 బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంచనాల ప్రతిపాదనలను పరిశీలించి బడ్జెట్ అంచనాలపై చర్చించారు. అనంతరం 63 కోట్ల 33లక్షల 70వేల రూపాయల బడ్జెట్ అంచనాలకు మున్సిపాలిటీ పాలక వర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అలాగే పట్టణ కేంద్రంలో మార్కెట్ ఏర్పాటుకు బస్టాండ్ సమీపంలోని శ్రీ తిరుమలనాథ ఆలయ భూమిని లీజు, పట్టణ కేంద్రంలో పార్క్ అభివృద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసేందుకు వక్ఫ్ బోర్డు అధీనంలో ఉన్న సుమారు 4ఎకరాల భూమిని లీజుకు తీసుకునేందుకు తీర్మాణాలు చేసి ప్రభుత్వానికి పంపించేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. మున్సిపాలిటీ పరిధిలో వంద శాతం పన్నులు వసూలు అయ్యేలా అధికారులు, కౌన్సిలర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని మిగతా




మున్సిపాలిటీలలో పన్నులు ఏవిధంగా అమలు చేస్తున్నారో సరిచూసుకోవాలని అన్నారు. సామాన్య, పేద ప్రజల మీద ఎక్కువ భారం పడకుండా చూడాలని తెలిపారు. ముందుగా వాణిజ్య, వ్యాపార పన్నులను రాబట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పన్నులు వసూలు అయితేనే ఉద్యోగులు, కార్మికులకు జీతాలు, ఇతర అభివృద్ధి పనులు చేయగలుగుతామని తెలిపారు. పన్నుల వసూలుపై అధికారులు, కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ నీల రాజమ్మ, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మొద్దు

- జిల్లాల్లో కొరత లేదు
- పానిక్ బుకింగ్‌లను నియంత్రించాలి
- జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించాలి

జగిత్యాల ఆర్ సి ఫిబ్రవరి 13 (విజన్ ఆంధ్ర ) రబీ పంటలకు సాగునీటి సరఫరా, తాగునీటి అందుబాటు, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా మరియు ఎల్పీజీ గ్యాస్ సరఫరా అంశాలపై హైదరాబాద్ నుండి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె. రామకృష్ణ రావు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్పీజీ గ్యాస్ సరఫరాపై రాష్ట్రంలో ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అమెరికా -- ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా అపోహలను నమ్మవద్దని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 810 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని, రాష్ట్రంలో కోటి 29 లక్షల ఎల్పీజీ కనెక్షన్లు ఉండగా రోజుకు సుమారు 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందని వివరించారు. రాష్ట్రంలోని బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా గ్యాస్ కొరత నమోదుకాలేదని తెలిపారు. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారం వల్ల వినియోగదారులు అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని, దీనివల్ల పానిక్ బుకింగ్ పరిస్థితులు ఏర్పడుతున్నాయని మంత్రి తెలిపారు. అందువల్ల పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకు ఒకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు ఒకసారి మాత్రమే ఎల్పీజీ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు.

గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్యాస్ కొరత పేరుతో అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఇలాంటి అక్రమాలకు సంబంధించి 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షిస్తామని చెప్పారు. ప్రజలకు సరైన సమాచారం చేరేలా సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ (×ధ్రూ=) సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని, తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని సూచించారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావాల్సిన అవసరం లేదని, అవసరమైనంత సరఫరా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.

ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, మార్కెట్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయానికి అనుబంధంగా ఉన్న పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, మత్స్యరంగాలను అభివృద్ధి పరచడం ద్వారా రైతుల ఆదాయం పెంచవచ్చని తెలిపారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా విభిన్న రంగాల్లో అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

## విద్యార్థుల ప్రతిభకు వేదికగా స్వపరిపాలన దినోత్సవం

దౌల్తాబాద్,మార్చి 13(విజన్ ఆంధ్ర): స్థానిక మండలంలోని గాజులపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీఆర్‌టీయూ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గాజులపల్లి పాఠశాలకు రావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల పనితీరు ప్రశంసనీయమని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలు బలంగా ఉన్నప్పుడే విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రాథమిక విద్యాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలు పోషించారు. డీఈవోగా జీ కృష్ణ, ఎంఈఓగా మధు, ప్రధానోపాధ్యాయులుగా అక్షయ వర్ధన్, కలెక్టర్‌గా జస్మిత బాధ్యతలు నిర్వర్తించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజ స్వామి, ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు రాజ్ రెడ్డి, నోడల్ అధికారి వెంకటయ్య, ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, నర్సింలు, రజిత, జ్యోతిర్మయి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. పరిశీలించారు పరీక్ష రాయబోయే విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.